



PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 260, పేజీలు - 08
శుక్రవారం, మార్చి 6, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD





## రెండు స్థానాలు ఏకగ్రీవమే!

- అభిషేక్ సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్లు
- రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ దూరం
- అసెంబ్లీలో కాంగ్రెస్‌కు పూర్తి బలం.. ఏకగ్రీవ ఎన్నిక లాంఛనమే





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలు కాంగ్రెస్ పార్టీ ఖాతాలోకి వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. నామినేషన్ల దాఖలుకు చివరి రోజైన గురువారం నాటికి కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు అభ్యర్థులు, ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి మాత్రమే నామినేషన్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డిలు తమ నామినేషన్లను ఎన్నికల అధికారి ఉపేందర్‌రెడ్డికి నామ పత్రాలు అందించారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాలు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు భారీగా అసెంబ్లీకి చేరుకున్నారు. ఇక ఈ రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకటి కాంగ్రెస్ పార్టీది కాగా మరొకటి బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు. అయితే ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ సభ్యుడిగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ కి మరోసారి అవకాశం కల్పించారు. మరో స్థానానికి ఇప్పటివరకు ప్రభుత్వ సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి, గురువారం రాజీనామా చేసి మరో స్థానం కోసం పోటీ చేస్తున్నారు. ఇక అభిషేక్ మను సింఘ్వీ సిట్టింగ్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ ఎలాంటి ఇబ్బంది లేకుండా తిరిగి దక్కించుకోనుంది. కానీ మరో స్థానం కోసం, కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం పార్టీ మద్దతు

2లో..

## బీహార్‌లో ముగిసిన నితీశ్ శకం

- రాజ్యసభకు నామినేషన్ వేసిన నితీశ్ కుమార్
- బీహార్ సీఎం పదవిని చేపట్టబోతున్న బీజేపీ!
- సీఎం రేసులో సామ్రాట్ చౌదరి, నిత్యానంద రాయ్, దిలీప్ జైశ్వాల్



**పాట్నా (ప్రశ్న న్యూస్)** రెండు దశాబ్దాల పాటు ముఖ్యమంత్రిగా సేవలు అందించిన జేడీయూ అధినేత నితీష్ కుమార్ శకం బిహార్‌లో ముగియనుంది. ఆయన రాజ్యసభ ద్వారా జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించబోతున్నారు. గురువారం ఆయన రాజ్యసభ సభ్యత్వానికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. అయితే, నితీష్ కుమార్ నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది. గతేడాది నవంబరులో జరిగిన ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించి, పదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన నాలుగు నెలల్లోనే ఇలాంటి నిర్ణయం తీసుకోవడంపై రాజకీయ పండితులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో సీఎం నితీష్ కుమార్ పెను మార్పునకు కారణాలను వివరిస్తూ.. ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ పెట్టారు. పార్లమెంటు ఉభయ సభలు, రాష్ట్ర శాసనసభ ఉభయ సభలలో సభ్యుడిగా ఉండాలనే కోరిక తనకు చాలా కాలంగా ఉందని అన్నారు. ఇప్పటికే లోక్‌సభ ఎంపీగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేశానని, రాజ్యసభ పదవితో ఆ కోరిక నెరవేరబోతుందని చెప్పడం గమనార్హం."రెండు దశాబ్దాలకు పైగా, మీ నమ్మకాన్ని, మద్దతును నిరంతరం నిలబెట్టుకున్నాను, మీరు ఇచ్చిన బలం ద్వారానే బిహార్‌కు, మీ అందరికీ పూర్తి విధేయతతో సేవ చేయగలిగాను. మీ విశ్వాసం, మద్దతు కారణంగానే బీహార్ నేడు అభివృద్ధి, గౌరవంలో కొత్త కోణాన్ని స్వీకరిస్తోంది. దీనికి నేను

2లో..

### విధ్వంసం చేయకుండానే
## మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చు

- ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చన్న కేటీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) విధ్వంసం చేయకుండా, ఎవరి ఇళ్లు కూల్చకుండా కూడా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేయవచ్చని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూసీ పరివాహక ప్రాంతంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామని గుర్తు చేశారు. ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. హైదరాబాద్ నగరంలోని నాగోల్‌లో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని మండిపడ్డారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ రూ.16 వేల కోట్లతోనే ఆ పనులు చేయవచ్చని అన్నారు. మూసీ సుందరీకరణ పనులను తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని అన్నారు. పైగా ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తామని అన్నారు. హామీల అమలు కోసమే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ఈ రెండున్నరేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఇంటిని నిర్మించినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు.

### బెంగాల్ రాజకీయాల్లో
## పెను మార్పు

- గవర్నర్ ఆనంద బోస్ రాజీనామా




కోల్కతా (ప్రశ్న న్యూస్) పశ్చిమ బెంగాల్ గవర్నర్ సి.వి. ఆనంద బోస్ గురువారం తన పదవికి రాజీనామా చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, రాష్ట్రపతికి తన రాజీనామా లేఖను సమర్పించారు. 2022 నవంబర్‌లో బాధ్యతలు చేపట్టిన ఆయన, సుమారు మూడున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగారు. రాజీనామా అనంతరం ఆయన స్పందిస్తూ, గవర్నర్ కార్యాలయంలో నేను

2లో..

## జనాభా భారం కాదు భాగ్యం

- ఒకరు వద్దు.. ముగ్గురు ముద్దు.. మారిన పరిస్థితులకు తగ్గట్టు కొత్త నినాదం
- సంతాన సాఫల్య రేట్ 2.1కి పెంచడానికి ప్రణాళికలు
- ప్రభుత్వాసుపత్రుల్లో ఫెర్టిలిటీ సెంటర్ల ఏర్పాటు
- మూడో సంతానానికి రూ.25 వేలు ప్రోత్సాహకం
- జనాభా వృద్ధికి దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో నూతన విధానం




**అమరావతి (ప్రశ్న న్యూస్)** మారుతున్న కాలానికి అనుగుణంగా జనాభా పెరుగుదల భారం కాదని, రాష్ట్రానికి భాగ్యం అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇన్నాళ్లూ ఫ్యామిలీ ప్లానింగ్‌కి ప్రాధాన్యత ఇచ్చామని, ఇకపై 'పాపులేషన్ కేర్' పై దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ తీసుకువస్తున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జనాభా నిర్వహణ పై డ్రాఫ్ట్ పాలసీపై శాసనసభలో గురువారం ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. ఏపీలో ప్రస్తుతం టోటల్ ఫెర్టిలిటీ రేటు (టీఎఫ్ఆర్) 1.5గా ఉందని, దీనిని 2.1కి పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ వంటి దేశాల్లో ఫెర్టిలిటీ రేట్ తగ్గుతోందని, భారతదేశంలోనూ, ముఖ్యంగా ఏపీలోనూ ఇలాంటి పరిస్థితే నెలకొందని సీఎం అన్నారు. 1992-93లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీఎఫ్ఆర్ 3.0గా ఉండేదని గుర్తు చేశారు. టీఎఫ్ఆర్ మరింత వేగంగా తగ్గితే వర్క్ ఫోర్స్ పడిపోతుందని దీంతో ఆర్థిక వృద్ధి మందగిస్తుందని చెప్పారు. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే మరింత నష్టం వాటిల్లుతుందనే ఆలోచనతో ఈ డ్రాఫ్ట్ పాలసీకి రూపకల్పన చేశామని వివరించారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో కేవలం

2లో..

### తెలంగాణలో
## భానుడి భగభగ

2లో..



## వైసీపీ సభ్యులు సభకు వస్తేనే మసాలా

- జగన్ జీతం తీసుకోవడం లేదన్న స్పీకర్ అయ్యన్న

2లో..



## కూలిన బతుకులు

- టోలీచౌకిలో ఘోర ప్రమాదం
- గోవా కర్రలు కూలి నలుగురు కార్మికులు మృతి
- ఆరుగురి పరిస్థితి విషమం, ఆసుపత్రికి తరలింపు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బతుకుదెరువు కోసం పొట్ట చేతపట్టుకుని నగరానికి బయల్దేరిన ఆ కార్మికులను విధి వంచించింది. 5 అంతస్థుల భవనం కుప్పకూలిన ఘటనలో నలుగురు మృతి చెందారు. మరో ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. భవన నిర్మాణ పనుల్లో ఈ ప్రమాదం జరిగింది. భవనంలోని 5దో అంతస్థు వద్ద ఏర్పాటు చేసిన గోవా కర్రలు ఒక్కసారిగా కుప్పకూలాయి. దాంతో ఆ కర్రలపై ఉన్న భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో నలుగురు కార్మికులు మృతి చెందారని మరో ఆరుగురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు పేర్కొన్నారు. ఈ ఘటన హైదరాబాద్ లోని టోలీచౌకిలో జరిగింది.

### గోవా కర్రలు విరిగి ప్రమాదం

టోలిచౌకి అల్ హస్నాత్ కాలనీలో ఒక నూతన భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. భవనం 5దో అంతస్తు వద్ద ప్లాస్టరింగ్ పనుల కోసం గోవా కర్రలు ఏర్పాటు చేశారు. ఐదుగురు కార్మికులు ఆ కర్రలపై నిలబడి పనులు చేస్తుండగా, ఒక్కసారిగా ఆ నిర్మాణం భారం తట్టుకోలేక విరిగిపోయింది. దీంతో పైన ఉన్న ఐదుగురు కార్మికులు నేరుగా కింద పడిపోయారు.

### నలుగురు మృతి.. ఇద్దరికి తీవ్ర గాయాలు

5దో అంతస్తు నుంచి కింద పడటంతో నలుగురు కార్మికులు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన కార్మికులు ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో స్థానికులు, తోటి కార్మికులు వెంటనే వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.



### సహాయక చర్యలు

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. భవన నిర్మాణ సమయంలో కనీస భద్రతా ప్రమాణాలు పాటించలేదని, నాసిరకం కర్రలను ఉపయోగించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా భావిస్తున్నారు. భవన యజమాని, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనతో అల్ హస్నాత్ కాలనీలో విషాద ఛాయలు అలముకున్నాయి. మరణించిన కార్మికులు ఏ ప్రాంతానికి చెందిన వారనే వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

## 2024-25లో జాతీయ పార్టీల ఆదాయంలో బీజేపీ టాప్

- రూ.918 కోట్ల ఆదాయంతో రెండో స్థానంలో కాంగ్రెస్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) 2024-25 ఆర్థిక సంవత్సరంలో జాతీయ పార్టీలలో బీజేపీ అత్యధిక ఆదాయాన్ని నివేదించినట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) వెల్లడించింది. దేశంలోని ఆరు జాతీయ పార్టీలకు ఆ ఆర్థిక సంవత్సరంలో రూ.7,960.09 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపింది. ఇందులో 85.03 శాతం వాటా బీజేపీ ఖాతాలోకి వెళ్లినట్లు పేర్కొంది. ఎన్నికల సంఘానికి ఆయా పార్టీలు సమర్పించిన ఆడిట్ నివేదికల ఆధారంగా ఏడీఆర్ ఈ లెక్కలను వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో బీజేపీకి రూ.6769.14 కోట్ల

2లో..

## టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు భారత్

- బెతెల్ మెరుపు సెంచరీ వృథా



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఐసీసీ పురుషుల టీ20 వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్లో పరుగుల వరద పారింది. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన ఈ హైస్కోరింగ్ సమరంలో ఇంగ్లండ్ పై భారత్ 7 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్ లోకి ప్రవేశించింది. ఇంగ్లండ్ బ్యాటర్ జాకబ్ బెతెల్ (105) వీరోచిత సెంచరీతో పోరాడినప్పటికీ, ఆఖరి ఓవర్లో రనౌట్ రూపంలో వెనుతిరగడంతో ఇంగ్లండ్ ఆశలు ఆవిరయ్యాయి.

3లో..

# తిరుమలలో కవిత 'జై ఆంధ్ర' నినాదం

## - 'తెలంగాణ ఫస్ట్' అంటూ కొత్త పార్టీపై కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ కేసులో ఇటీవల క్లీన్‌చిట్ రావడంతో బిగ్ రిలీఫ్‌గా భావిస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీ పెట్టే ప్రయత్నాలను మరింత ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ లిక్కర్ కేసును కొట్టివేసిన నేపథ్యంలో తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి కొండకు కాలినడకన వస్తానని మొక్కుకున్న కవిత తాజాగా తిరుమల వెళ్లారు. రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న కల్వకుంట్ల కవితకు అక్కడ ఘన స్వాగతం లభించింది. ఈ క్రమంలోనే జై ఆంధ్ర అంటూ నినాదాలు చేసిన కవిత.. తన కొత్త పార్టీకి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో తాను మరో 2 నెలల్లో కొత్త రాజకీయ పార్టీని స్థాపించనున్నట్లు కవిత తిరుమల వేదికగా ప్రకటించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్త పార్టీని పెట్టేందుకు రెడీ అయినట్లు మరోసారి వెల్లడించారు. తన కుమారుడితో కలిసి అలిపిరి మెట్ల మార్గం నుంచి కాలినడకన తిరుమల కొండకు కవిత బయలుదేరారు. ఈ సందర్భంగా అలిపిరి వద్ద మీడియాతో మాట్లాడిన కవిత కులం, మతం, వర్గం అనే తేడాలు లేకుండా తెలంగాణ ప్రజలకు సేవ చేసే పార్టీని తెస్తామని తెలిపారు.తెలంగాణలో ప్రజల సమస్యలపై ప్రతిపక్ష పాత్ర పోషించి పోరాటం చేయడంలో బీఆర్ఎస్, బీజేపీలు తీవ్రంగా విఫలం అయ్యాయని కవిత ఆరోపించారు. తమ కొత్త పార్టీ నినాదం తెలంగాణ ఫస్ట్ అని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించడమే తమ పార్టీ లక్ష్యమని తెలిపారు. ఆంధ్రా ప్రజలపై తమకు ఎలాంటి ద్వేషం లేదని తెలిపిన కవిత రాజకీయ ఆధిపత్యాన్నే తాము వ్యతిరేకించినట్లు గుర్తు చేశారు. హైదరాబాద్‌లో తెలంగాణ సర్కార్ ఏర్పాటు చేసిన హైడ్రా పేద ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతోందని ఆరోపించారు. పెద్దోళ్లకు మాత్రం హైడ్రా చుట్టం అయ్యిందని విమర్శించారు. తాను ఎప్పుడూ పేదల పక్షాన పోరాడతానని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా ఢిల్లీ మద్యం కేసులో కోర్టు తీర్పుపై మరోసారి స్పందించిన కవిత తనకు న్యాయం చేసిన న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు అని తెలిపారు. తాను చేయని తప్పుకు గత 4 ఏళ్లుగా తాను, తన కుటుంబ సభ్యులు మానసిక వేదన అనుభవించామని తెలిపారు. దేవుడి దయతో తనపై ఉన్న కేసును కోర్టు పూర్తిగా కొట్టేసిందని పేర్కొన్నారు. కేసు నుంచి రిలీఫ్ వస్తే కాలినడకన తిరుమల కొండకు వస్తానని తాను మొక్కుకున్నాని



# జనాభా భారం కాదు భాగ్యం

ఏడాదికి 6.70 లక్షల జననాలు మాత్రమే ఉన్నాయన్నారు. ఇది ఇలాగే కొనసాగితే 2047 నాటికి రాష్ట్ర జనాభాలో 23 శాతం మంది వృద్ధులే ఉంటారని చెప్పారు. 'పాపులేషన్ మేనేజ్‌మెంట్' పాలసీ డాక్యుమెంట్ అందరికీ అందుబాటులో ఉండేలా ఆన్‌లైన్‌లో పెడుతున్నట్టు సీఎం ప్రకటించారు. దీనిపై రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో నెల రోజుల పాటు ప్రజాప్రతినిధులు ప్రజల్లో ఈ అంశంపై చర్చ నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతీ నెల నాలుగో శనివారం జనాభా నిర్వహణపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ నెలాఖరు నాటికి పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీకి తుది రూపు ఇచ్చి, ఏప్రిల్ 1 నుంచి అమలు చేస్తామన్నారు. ఏడాది తర్వాత ఫలితాలు పరిశీలించి పాలసీలో మార్పులు చేర్పులు చేస్తామని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ అనేది పాపులేషన్ మేనేజ్‌మెంట్‌తోనే సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. మాతృత్వ, శక్తి, క్షేమ, నైపుణ్యం, సంజీవని ఈ ఐదు పాపులేషన్ మేనేజ్‌మెంట్‌కు మూలస్తంభాలన్నారు.

### మహిళల వర్క్‌ఫోర్స్ పెరిగితే జీఎస్డీపీ వృద్ధి

ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'మహిళల వర్క్ ఫోర్స్ ప్రస్తుతం కేవలం 31 శాతం మాత్రమే ఉంది. ఇది 59 శాతాన్ని చేరుకుంటే రాష్ట్ర జీఎస్డీపీ 15 శాతం పెరుగుతుంది. గర్భధారణ నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి జీవిత దశలోనూ ప్రభుత్వ మద్దతు ఉంటుంది. పిల్లలు లేక, ఫెర్టిలిటీ సమస్యతో బాధపడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి మద్దతిస్తాం. మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసి ప్రభుత్వాసుపత్రుల్లో ఐవీఎఫ్ సేవలు పీపీపీ విధానంలో అందిస్తాం. సిజేరియన్లు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నాం. అలాగే, ప్రస్తుతం 8.8 శాతం ఉన్న టీనేజ్ గర్భధారణలను 3 శాతం లోపు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 50 మంది చిన్నారులు, మహిళలు ఒక ప్రాంతంలో ఉంటే చైల్డ్ కేర్ సెంటర్లు, పింక్ టాయిలెట్స్ ఏర్పాటు చేస్తాం. షి క్యాబ్‌లు అందుబాటులోకి తెస్తాం. విశాఖపట్నంలో రూ.172 కోట్లతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణం చేపట్టాం. ఏ ప్రాంతంలో మహిళా ఉద్యోగులు పనిచేస్తారో అక్కడ కొత్తగా వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. మూడో సంతానం, ఆపై జననాలకు 12 నెలల పేరెంటల్ లీవ్ - తండ్రులకు 2 నెలలు పెటర్నల్ లీవ్ ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నాం. మూడో సంతానానికి 'పోషణ-శిక్షా-సురక్ష' ప్యాకేజ్ ఇస్తాం. మూడో సంతానానికి డెలివరీ సమయంలో రూ.25,000 ప్రోత్సాహకంగా ఇవ్వడంతో పాటు 5 సంవత్సరాల పాటు నెలకు పోషణ కింద రూ.1,000 సాయం, 18 ఏళ్ల వరకు ఉచిత విద్య అందిస్తాం. త్వరలో 'తల్లి దండ్రుల సమాన బాధ్యత' పేరుతో కుటుంబ బాధ్యతలు పంచుకోవడంపై అవగాహన క్యాంపెయిన్ చేపడతాం. చైల్డ్ కేర్‌టేకర్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తాం.' అన్నారు.

### 2047 నాటికి రాష్ట్రంలో వృద్ధుల జనాభా 23 శాతం

'2047 నాటికి రాష్ట్రంలో వృద్ధుల జనాభా 23 శాతం ఉంటుందని అంచనా వేస్తున్నాం. వృద్ధుల సంరక్షణకు ప్రతి జిల్లాలో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేస్తాం. 175 కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో రెండు వారాలకు ఒకసారి ప్రత్యేక క్లినిక్ నిర్వహిస్తాం. సిల్వర్ స్కిల్స్ రిజిస్ట్రీ ద్వారా 50,000 రిటైర్డ్ ప్రొఫెషనల్స్‌ను మెంటారింగ్‌లో భాగం చేస్తాం. రిటైర్‌మెంట్‌కు ముందే ఉద్యోగులకు 15 రోజుల వెల్‌నెస్ లీవ్, రూ.50,000 ఆరోగ్య నిధి కింద అందిస్తాం. వైద్య సేవలు అందించేందుకు డిజిటల్ మౌలిక వసతులు అభివృద్ధి చేస్తాం. రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థకు డిజిటల్ నెర్వ్ సిస్టమ్ ప్రాజెక్ట్ సంజీవని నిలుస్తుంది. ఇది కుప్పంలో విజయవంతమైంది. త్వరలో రాష్ట్రమంతా అమలు చేస్తాం. ఈ ఏడాది జూలై నాటికి 5.2 కోట్ల ప్రజలను 2,086 ఆరోగ్య కేంద్రాల ద్వారా డిజిటల్ గా సంజీవని ప్రాజెక్టుతో అనుసంధానిస్తాం. రాష్ట్రంలో 71 లక్షల హై-రిస్క్ కేసులు గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం.' అని ముఖ్యమంత్రి అన్నారు.

### సభ్యుల అభిప్రాయాలపై స్పందించిన సీఎం

పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ ప్రకటనపై శాసనసభలో సభ్యులు వెల్లడించిన అభిప్రాయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. మాల్తూషియన్ థియరీ ఆఫ్ పాపులేషన్ పై గతంలో విస్తృత చర్చ జరిగేదని.. ప్రకృతి విపత్తులు, మహమ్మారులు వస్తే జనాభా నియంత్రణ జరుగుతుందని ఈ థియరీని ప్రతిపాదించినట్టు సీఎం చెప్పారు. 1996-97 సమయంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కోసం బ్రేక్ సైలెన్స్ అంటూ ప్రచారాలు నిర్వహించామని.. దాంతో రాష్ట్రంలో ఎయిడ్స్ పై నియంత్రణ సాధ్యమైందన్నారు. అలాగే, ఆర్థిక సంస్కరణలు, సెల్ ఫోన్ లాంటి టెక్నాలజీ విప్లవం, ఫ్యామిలీ ప్లానింగ్ లాంటి అంశాలు ఎన్నో అమలు చేసి విజయం సాధించామన్నారు. మొదట్లో జనాభా నిర్వహణ గురించి మాట్లాడితే కొందరు విమర్శించారని, ఇప్పుడు అంతా జనాభా నిర్వహణ గురించే మాట్లాడుతున్నారని చెప్పారు. దక్షిణ భారత దేశంలో జనాభా క్షీణత నమోదు అవుతోందని, నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణ భారత రాష్ట్రాలు నష్టపోతాయన్నారు. ఇప్పుడు ఒక్కరు వద్దు, ఇద్దరు ఒకే, ముగ్గురు ముద్దు అనే నినాదం తీసుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు.

### దూరదృష్టితోనే పాపులేషన్ మేనేజ్‌మెంట్

'పేదలు, గిరిజనులు ఎక్కువ మంది పిల్లలను కంటున్నారు. కానీ ఏపీఎల్ కుటుంబాల్లో మాత్రం ఈ పరిస్థితి కనిపించటం లేదు. ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇవ్వటం ద్వారా జనాభా నిర్వహణకు మద్దతిచ్చేలా చర్యలు ప్రారంభించాం. చైనా కేవలం ఒక్క సంతానంతో ఇప్పుడు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటోంది. ప్రపంచంలో మహిళలకు గౌరవం ఇచ్చే ఏకైక దేశం భారత్ మాత్రమే. ఎన్డీఏ ప్రభుత్వం చట్టసభల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించనుంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా దూరదృష్టితో ఆలోచన చేసే పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకువస్తున్నాం. మన సమాజంలో మైక్రో ఫ్యామిలీస్ అనే విధానం కూడా మారాల్సిన అవసరం ఉంది. పెద్ద కుటుంబాలు కలిసి ఉండేలా ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందించేలా ఆలోచన చేస్తున్నాం. కుటుంబంలో ఎంతమంది ఎక్కువ ఉంటే అంత ఎక్కువగా ప్రభుత్వం తరపున ప్రోత్సాహకాలు అందించేలా విధానాల్లో మార్పు తీసుకురావాలి. గతంలో జనాభా పెరిగితే ఏమవుతుందో అని ఆందోళన చెందాను. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల రీత్యా విధానాలు మార్చుకున్నాం. పూర్వం ఆస్తికంటే పిల్లలకే ఎక్కువ విలువ ఇచ్చే పరిస్థితి ఉండేది. టీనేజీ ప్రెగ్నెన్సీ, బాల్య వివాహాలు గతంలో జరిగేవి. ఇప్పుడు లేట్ మ్యారేజ్ వల్ల కూడా సంతాన లోపం జరుగుతోంది. ఇలాంటి సామాజిక అంశాలపై కూడా ప్రజాప్రతినిధులు విస్తృతంగా చర్చించాల్సి ఉంది. జనాభా తగ్గుతున్న పరిస్థితుల్లో నెలకొన్న ఈ సంక్షోభాన్ని ఓ అవకాశంగా తీసుకుని ప్రణాళికలు రూపొందించాలి.' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### ప్రజాభిప్రాయం మేరకే తుది పాలసీ

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, 'ప్రస్తుతం టెక్నాలజీ యుగంలో సమాజంలో జీవితాలు అన్నీ యాంత్రికంగా మారిపోయాయి. యాంత్రిక జీవితంతోనే అసలు మానసిక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి.

ఏపీ జనాభా 5 కోట్లకు తగ్గకుండా నిర్వహిస్తేనే తెలుగు జాతి శక్తివంతమైన జాతిగా నిలుస్తుంది. ప్రజాహితం కోసం, ఆర్థిక అసమానతలను తొలగించేలా నిర్ణయాలు తీసుకుందాం. అత్యున్నత జీవన ప్రమాణాల కోసం పునాది వేయబట్టే హైదరాబాద్ ఇప్పుడు అత్యుత్తమ నగరంగా ఎదిగింది. ఇప్పుడు ప్రణాళికలు చేస్తేనే వచ్చే 30 నుంచి 40 ఏళ్లలో సమాజంలో సుస్థిరత, సంపద, సమృద్ధి చేకూరతాయి. పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై ప్రజాభిప్రాయం ఆధారంగా ముందుకు వెళ్తాం. ఈ పాలసీపై చట్ట సభలో తీసుకున్న ఈ సంకల్పం చిర స్థాయిగా నిలిచిపోతుంది. ప్రజలు కూడా ఈ సంకల్పాన్ని అర్థం చేసుకుని ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అని ముఖ్యమంత్రి అన్నారు.

# వైసీపీ సభ్యులు సభకు వస్తేనే మసాలా

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో జరిపిన ఇష్టాగోష్టి లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత రాజకీయ పోకడలు, సభకు ప్రతిపక్షం గైర్హాజరు కావడం, శాసనమండలిలో జరుగుతున్న పరిణామాలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు.

### సభలో అందరూ ఉంటేనే మసాలా ఉంటుంది!

శాసనసభకు ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీ ఎమ్మెల్యేలు రాకపోవడంపై స్పీకర్ అసహనం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో అందరూ ఉంటేనే మసాలా ఉంటుంది" అని వ్యాఖ్యానిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజలు ఎమ్మెల్యేలను ఎన్నుకుంటారని గుర్తుచేశారు. అటువంటి వేదికకు గైర్హాజరు కావడం సబబు కాదని ఆయన హితవు పలికారు. వైసీపీలో జగన్ మినహా మిగిలిన ఎమ్మెల్యేలంతా జీతాలు తీసుకుంటున్నారని, పని చేయకుండా జీతాలు తీసుకోవడంపై ఆయన పరోక్షంగా చురకలు అంటించారు.

### గవర్నర్ ప్రసంగం రోజున హాజరుపై అడ్డగోలు వాదనలు

గవర్నర్ ప్రసంగం రోజు అసెంబ్లీకి వస్తే అది పూర్తిస్థాయి హాజరుగా పరిగణించరని అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం రోజు వస్తే హాజరుగా పరిగణించాలనే నిబంధన ఎక్కడుంది అని ఆయన ప్రశ్నించారు. నిబంధనల గురించి అవగాహన లేకుండా అడ్డగోలు వాదనలు చేసే వారిని ఏమనాలని ఆయన ప్రశ్నించారు. ఇక వైసీపీ సభ్యుల అనర్హత వేటు అంశంపై స్పందిస్తూ.. దానికి ఇంకా సమయం రావాలని, ఏపీలో ఈ ప్రక్రియ విజయవంతమైతే దేశమంతా అదే బాటలో నడుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### మర్యాదలు.. మారుతున్న రాజకీయ సంస్కృతి

మాజీ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డికి దక్కాల్సిన గౌరవ మర్యాదలన్నీ సభలో లభిస్తున్నాయని అయ్యన్న తెలిపారు. అయితే గతంతో పోలిస్తే రాజకీయాల్లో సంస్కృతి మారిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో అధికార, ప్రతిపక్ష సభ్యులు సభలో ఎంతగా పోరాడినా.. బయట మాత్రం ఎంతో స్నేహంగా ఉండేవారు. కానీ ఇప్పుడు ఆ సంస్కృతి పోయి అందరూ విరోధుల్లా తయారవుతున్నారు అని ఆయన వ్యాఖ్యానించారు.

### మండలిపై ఘాటు వ్యాఖ్యలు

శాసనమండలి తీరుపై కూడా స్పీకర్ ఘాటుగా స్పందించారు. పెద్దల సభ అంటే పెద్ద ఆలోచనలు ఉన్నవారితో ఉండాలని, కానీ ఇప్పుడు అక్కడ జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆ పరిస్థితి లేదనిపించిందని అన్నారు. పెద్ద ఆలోచనలు లేనివారు ఆ సభలో ఉంటే వ్యవస్థ ఎలా ఉంటుందో ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నామంటూ మండలిలో జరుగుతున్న గందరగోళాన్ని ఉద్దేశించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.



# బెంగాల్ రాజకీయాల్లో పెను మార్పు

తగినంత సమయం గడిపాను అని క్లుప్తంగా వ్యాఖ్యానించారు. అయితే, రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక లోతైన రాజకీయ కారణాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

### మమతతో నిరంతర యుద్ధం

ఆనంద బోస్ పదవీకాలం మొదటి నుంచి అధికార తృణమూల్ కాంగ్రెస్‌తో విభేదాలతోనే సాగింది. ముఖ్యంగా యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకం, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, పంచాయతీ ఎన్నికల హింస వంటి అంశాలపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో ఆయన నేరుగా తలపడ్డారు. ప్రభుత్వం పంపిన పలు బిల్లులను పక్కన పెట్టడం ద్వారా ఆయన రాజ్‌భవన్‌ను ఒక సమాంతర ప్రభుత్వం లా నడుపుతున్నారని టీఎంసీ నేతలు తీవ్రంగా విమర్శించేవారు. ఈ క్రమంలో మమతా బెనర్జీపై ఆయన పరువు నష్టం దావా కూడా వేయడం రాజకీయంగా పెను దుమారం రేపింది.

### చుట్టుముట్టిన లైంగిక వేధింపుల ఆరోపణలు

ఆనంద బోస్ పదవిలో ఉండగానే అత్యంత వివాదాస్పదమైన లైంగిక వేధింపుల ఆరోపణలను ఎదుర్కోవాల్సి వచ్చింది. 2024 మే నెలలో రాజ్‌భవన్‌కు చెందిన ఓ తాత్కాలిక మహిళా ఉద్యోగిని, గవర్నర్ తనను వేధించారని కోల్‌కతా పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై మమతా బెనర్జీ స్పందిస్తూ, రాజ్‌భవన్‌లో మహిళలకు భద్రత లేదు అని ఘాటుగా విమర్శించారు. దీనికి ప్రతిగా గవర్నర్ తన నిజాయితీని నిరూపించుకోవడానికి రాజ్‌భవన్ సీసీటీవీ ఫుటేజీని బహిరంగంగా ప్రదర్శించి ఆరోపణలను ఖండించినప్పటికీ, ఆ మచ్చ ఆయన పదవీకాలాన్ని వెంటాడింది.

### ఎన్నికల వేళ కీలక పరిణామం

బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న తరుణంలో ఆనంద బోస్ నిష్క్రమణ ప్రాధాన్యత సంతరించుకుంది. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉంటూనే రాజకీయంగా తీవ్ర విమర్శలు ఎదుర్కోవడం, మరోవైపు కేంద్రం పంపే కొత్త గవర్నర్ ఎవరనే దానిపై ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మమతా బెనర్జీ ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి పెంచుతూ వచ్చిన ఆనంద బోస్, పదవికి దూరమవ్వడం టీఎంసీకి కొంత ఊరటనిచ్చే అంశమైనప్పటికీ, ఎన్నికల వ్యూహాల్లో ఇది ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి.

# రెండు స్థానాలు ఏకగ్రీవమే!

కోరనుంది. ఈ సందర్భంగా తెలంగాణ నుంచి వరుసగా రెండోసారి రాజ్యసభకు వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నానని అభిషేక్ మను సింఘ్వీ వెల్లడించారు. సిట్టింగ్ సీటును ఆయనకే ఇస్తారనే ప్రచారంతో బుధవారం రోజున సాయంత్రమే ఆయన హైదరాబాద్ చేరుకున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు అభిషేక్ మను సింఘ్వీ ధన్యవాదాలు చెప్పారు. అభిషేక్ సింఘ్వీకి సీటు ముందే ఖరారు కాగా రెండో రాజ్యసభ స్థానం కోసం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. చాలా మంది ఆశావహులు అనేక ప్రయత్నాలు చేయడం, ఢిల్లీ పెద్దలను కలవడం, తమకు అవకాశం ఇవ్వాలని కోరడం సహా సర్వశక్తులు ఒడ్డారు. ఇక అర్ధరాత్రి వరకు చర్చలు, సంప్రదింపులు జరిపిన తర్వాత వేం నరేందర్ రెడ్డికి అవకాశం ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడిగా పేరున్న వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ సీటు ఇవ్వాలని ఆయన కోరం అందరితో మంచి సంబంధాలు ఉన్న వేం నరేందర్ రెడ్డికి ఇవ్వడంపై ఎవరి నుంచీ అభ్యంతరాలు రాకపోవడంతో కాంగ్రెస్ హైకమాండ్ కూడా చివరికి అంగీకరించింది. ఇక రెండో సీటుకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని రంగంలోకి దింపితే పోటీ ఉండేది. కానీ ఆ పార్టీ రాజ్యసభ ఎన్నికలపై మౌనం వహించింది. అదే సమయంలో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన వ్యక్తికి కనీసం 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకుండా నామినేషన్ వేయడంతో అది స్క్రూటినీలో రిజెక్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. దీంతో అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డిలు పెద్దల సభలో అడుగుపెట్టడం ఇక లాంఛనం కానుంది. దేశంలోని 15 రాష్ట్రాల్లో 37 రాజ్యసభ స్థానాల భర్తీ కోసం గత నెల 26వ తేదీన నామినేషన్ల దాఖలు ప్రక్రియ మొదలైంది. గురువారంతో నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కాగా నేడు వాటిని అధికారులు పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు మార్చి 9వ తేదీ వరకు అవకాశం కల్పించారు. ఇక మార్చి 16వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుండగా అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు.

# బీహార్‌లో ముగిసిన నితీశ్ శకం

గతంలో చాలాసార్లు మీకు నా కృతజ్ఞతలు తెలియశాను, నా పార్లమెంటరీ జీవితం ప్రారంభం నుంచి బిహార్ శాసనసభ, పార్లమెంటు ఉభయ సభలలో సభ్యుడిని కావాలని కోరుకున్నాను. లోక్‌సభ ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అయ్యాను, ఈ ఎన్నికల్లో రాజ్యసభ సభ్యుడిని కావాలని కోరుకుంటున్నాను" అని నితీష్ కుమార్ అన్నారు. "మీతో ఈ అనుబంధం భవిష్యత్తులో కూడా కొనసాగుతుంది అభివృద్ధి చెందిన బీహార్ నిర్మాణం కోసం కలిసి పనిచేయడానికి నా నిబద్ధత ఎప్పుడూ ఉంటుందని నేను మీకు హృదయపూర్వకంగా హామీ ఇస్తున్నాను ఏర్పడబోయే కొత్త ప్రభుత్వానికి నా పూర్తి మద్దతు, సహకారం, మార్గదర్శకత్వం ఉంటుంది" అని బిహార్ సీఎం స్పష్టం చేశారు. జేడీయూ నాయకులు మాత్రం ఆయన బీహార్ రాజకీయాలలో కొనసాగాలని కోరుకుంటున్నారు. దశాబ్దాలుగా బిహార్ రాజకీయాల్లో మూడు స్తంభాలుగా నిలిచిన నితీష్ కుమార్, లాలూ ప్రసాద్, దివంగత సుశీల్ మోదీ ఎమర్జెన్సీ వ్యతిరేక ఆందోళన సమయంలో కలిసి తమ ప్రయాణాన్ని ప్రారంభించారు. దివంగత రామ్ విలాస్ పాశ్వాన్, శరద్ యాదవ్ కూడా అలాగే చేశారు. నితీష్ కుమార్ తప్ప, ఈ నాయకులందరూ రాజ్యసభలో పనిచేశారు. నితీష్ కుమార్ అసెంబ్లీ, శాసన మండలి, లోక్‌సభ సభ్యుడు, కానీ రాజ్యసభ సభ్యుడు కాదు. తాజాగా రాజ్యసభకు ఎన్నికానుండటంతో లాలూ ప్రసాద్ యాదవ్, సుశీల్ మోదీల అరుదైన రికార్డును ఆయన సొంతం చేసుకోనున్నారు. ఇదిలా ఉండగా, బిహార్ తదుపరి ముఖ్యమంత్రి ఎవరు అనేది చర్చనీయాంశమవుతోంది. నితీష్ కుమార్ తనయుడు నిషాంత్ కుమార్ రాజకీయ అరంగేట్రం ఖాయమని, ఆయన డిప్యూటీ సీఎం పదవి ఇస్తారని తెలుస్తోంది. సీఎం పదవి బీజేపీకి దక్కబోతుంది. డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధురి, కేంద్ర మంత్రి నిత్యానంద్ రాయ్, మంత్రి దిలీప్ కుమార్ జైస్వాల్ పేర్లు వినిపిస్తున్నాయి.

# తెలంగాణలో భానుడి భగభగ

## - ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగతో పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి.

మార్చి మొదటి వారంలోనే ఎండలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలో అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

ములుగు, ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మం, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, కుమురంభీమ్, నాగర్ కర్నూలు, నిజామాబాద్ తదితర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సిద్దిపేట తదితర జిల్లాల్లో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# 2024-25లో జాతీయ పార్టీల ఆదాయంలో బీజేపీ టాప్

ఆదాయం సమకూరింది. 918.28 కోట్ల ఆదాయంతో కాంగ్రెస్ రెండో స్థానంలో ఉండగా, ఆ తర్వాత 172.60 కోట్లు సీపీఎంకు, రూ.58.58 కోట్లు బీఎస్పీకి, రూ.39.28 కోట్లు ఆమ్ ఆద్మీ పార్టీకి, రూ.2.18 కోట్లు నేషనల్ పీపుల్స్ పార్టీకి సమకూరాయి. బీజేపీ తన ఆదాయంలో 55.76 శాతం అంటే రూ.3,774.58 కోట్లు, కాంగ్రెస్ రూ.1111.94 కోట్లు ఖర్చు చేసింది. కాంగ్రెస్ పార్టీ చేసిన ఖర్చు మొత్తం ఆదాయం కంటే 21.09 శాతం ఎక్కువ. బీఎస్పీ కూడా తనకు సమకూరిన ఆదాయం కంటే 81 శాతం అదనంగా ఖర్చు చేసింది.

ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రం ఆదాయంలో 92.83 శాతం ఖర్చు చేసింది. 2023-24, 2024-25 మధ్య కాలంలో బీజేపీ ఆదాయం 55.95 శాతం పెరగగా, కాంగ్రెస్ ఆదాయం 25.05 శాతం తగ్గింది. ఆమ్ ఆద్మీ పార్టీ ఆదాయం 73.20 శాతం పెరిగింది. ఆరు జాతీయ పార్టీలకు వచ్చిన ఆదాయంలో 85.08 శాతం విరాళాల రూపంలోనే వచ్చింది. బీఎస్పీకి మాత్రం తన ఆదాయంలో 100 శాతం ఇతర మార్గాల్లో వచ్చింది.

# టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు భారత్

254 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (5), కెప్టెన్ బట్లర్ (25), హ్యారీ బ్రూక్ (7) త్వరగానే పెవిలియన్ చేరారు. ఈ దశలో జాకబ్ బెతెల్ ఒంటరి పోరాటం చేశాడు. భారత బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 48 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 105 పరుగులు చేసి మ్యాచ్ ను మలుపు తిప్పాడు. అతనికి విల్ జాక్స్ (35) చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరి దూకుడుతో ఒకానొక దశలో ఇంగ్లండ్ గెలిచేలా కనిపించింది.అయితే ఆఖరి ఓవర్లో ఇంగ్లండ్ విజయానికి 30 పరుగులు అవసరం కాగా, శివమ్ దూబే బౌలింగ్ కు దిగాడు. మొదటి బంతికే డేంజర్ మ్యాన్ బెతెల్ రనౌట్ కావడంతో మ్యాచ్ భారత్ వైపు తిరిగింది. జోఫ్రా ఆర్చర్ చివర్లో వరుసగా మూడు సిక్సర్లు బాదినప్పటికీ, అప్పటికే ఆలస్యం కావడంతో ఇంగ్లండ్ 246 పరుగులకే పరిమితమైంది. మొత్తమ్మీద ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 246 పరుగులు చేసింది. భారత బౌలర్లలో హార్దిక్ పాండ్యా 2 వికెట్లు తీయగా, బుమ్రా, అర్షదీప్, అక్షర్, వరుణ్ తలో వికెట్ పడగొట్టారు. అంతకుముందు, టాస్ గెలిచిన ఇంగ్లండ్ బౌలింగ్ ఎంచుకోగా, భారత బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఓపెనర్ సంజు శాంసన్ ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 42 బంతుల్లోనే 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 89 పరుగులు చేసి ఇన్నింగ్స్ కు గట్టి పునాది వేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్ (39), శివమ్ దూబే (43) దూకుడుగా ఆడగా, చివర్లో తిలక్ వర్మ (7 బంతుల్లో 21), హార్దిక్ పాండ్యా (27) మెరుపులతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఆర్చర్ 61 పరుగులు సమర్పించుకోగా, జాక్స్, రషీద్ చెరో రెండు వికెట్లు తీశారు.ఈ విజయంతో భారత్ టైటిల్ పోరుకు సిద్ధమైంది. టీ20 ప్రపంచకప్ లో టీమిండియా వరుసగా రెండోసారి ఫైనల్ చేరింది. 2024లో టీమిండియా ఛాంపియన్ గా నిలవడం తెలిసిందే. ఇక, టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా, న్యూజిలాండ్ తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ టైటిల్ సమరం మార్చి 8న అహ్మదాబాద్ లో జరగనుంది.

## వడ్ల కొనుగోళ్ల కమిషన్‌పై ముదిరిన లొల్లి

**- పదేళ్ల లెక్కలు చెప్పాలంటూ గ్రామపంచాయతీలో ఘర్షణ**

**- సీఏలను నిలదీసిన రైతులు**



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) వడ్ల కొనుగోళ్ల కమిషన్ పైసల లొల్లి ముదిరి ఘర్షణకు దారి తీసింది. వెంకటాపూర్ గ్రామ పంచాయతీలో రైతులు, మహిళా సంఘాల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.గ్రామంలో గత పదేళ్లుగా వడ్ల కొనుగోలు సమయంలో రైతుల వడ్లు అమ్మగా కమిషన్ పేరుతో వచ్చిన పైసలపై స్పష్టమైన లెక్కలు చెప్పాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించగా, రైతులు మహిళా సంఘాల సీఏలను నిలదీశారు.పదేళ్లుగా రైతుల నుంచి కమిషన్ పైసలు ఎంత వచ్చాయి. ఆ పైసలు ఎక్కడ వినియోగించారో పూర్తి వివరాలు గ్రామ ప్రజలకు తెలియజేయాలని రైతులు కోరుతున్నారు. లెక్కలు చెప్పకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో మహిళా సంఘాల సభ్యులు కూడా తమ వాదనను వినిపించడంతో సమావేశం వేడెక్కింది. కొంతసేపు రైతులు, మహిళా సంఘాల సభ్యుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఈ వివాదంపై ఉన్నతాధికారులు స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని పదేళ్ల లెక్కలను బహిర్గతం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో కమిషన్ డబ్బుల వ్యవహారం పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామంలో రైతులకు సంబంధించిన వడ్ల అమ్మకం ద్వారా వచ్చిన కమిషన్ లెక్కల విషయం తేలడం లేదని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని రైతులు తెలిపారు.

## కుమ్మెర ఘటనపై హెచ్చార్సికి పిర్యాదు

**హైదరాబాద్** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన రెండు నెలల చిన్నారి మృతి ఘటనలో బాధితులకు న్యాయం జరగలేదని ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు , బిసి , ఎస్సి , ఎస్టీ జేఏసీ చైర్మెన్ డా.విశారదన్ మహారాజ్ అన్నారు. చిన్నారి తల్లితండ్రులు గణేష్ , మౌనికలతో కలిసి రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షామీమ్ అక్తర్ ను బిసి పొలిటికల్ ఫ్రంట్ చైర్మెన్ బాలరాజ్ గౌడ్ , విశారదన్ మహారాజ్ లు కలిసి ఫిర్యాదు చేశారు. రెండు నెల చిన్నారి మృతికి కాకకులైన వారిపై హత్య కేసు నమోదు చేయలేదని , వారిని ఇప్పటివరకు అరెస్ట్ చేయలేదని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం నుండి బాధిత కుటుంబానికి ఎలాంటి చేయూత అందలేదని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా పోలీసులు న్యాయం చేయడం లేదని , రాష్ట్ర డీజీపీని కలిశామని , కానీ ఆయన నుండి కూడా ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కమిషన్ నుండైన బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన కమిషన్ , చిన్నారి హత్య ఘటనపై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని రాష్ట్ర డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది.

## తిరునాళ్లలో రికార్డింగ్ డ్యాన్సులు

**- మండిపడుతున్న భక్తులు**

**పల్నాడు..** క్రోసూరు మండలం తాళ్ళూరు గ్రామంలో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తిరునాళ్ళు లో రికార్డింగ్ డాన్సులు హల్చల్ చేశాయి. రికార్డింగ్ డాన్సులు వేదిక పై తెలుగు దేశం జెండాలు రెపరెపలాడాయి. రికార్డింగ్ డాన్స్ ల పై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు . దేవుడి కార్యక్రమాల పేరుతో మహిళల పై చిందులు వేయడం పై స్థానికులు మండిపడ్డారు. రికార్డింగ్ డాన్సులు జరుగుతున్నా పోలీసుల చోద్యం చూస్తూ ఉండటం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రికార్డింగ్ ల పై ప్రభుత్వం నిషేధించానా విష సంస్కృతి కి బీజం వేస్తున్నారని భక్తుల వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ బాలసౌరి

**- ప్రజల కోసం నిలబడే ప్రతి ఒక్కరూ ఉద్యములే..**

**- ఉద్యమి కార్యక్రమం జనసేన పార్టీ చరిత్రలో మైలురాయిగా నిలుస్తుంది..**

**గుడివాడ** జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంను రాజేంద్ర నగర్ పూర్ణచంద్రరావు కమిటీ హాల్ నందు ఉద్యమి కార్యక్రమము ను గుడివాడ జనసేన పార్టీ బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనసేన నాయకులు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి విచ్చేశారు..

ఈ కార్యక్రమంలో ఎంపీ బాలసౌరి మాట్లాడుతూ కొన్ని ఉద్యమాలు మాత్రం అధికారానికి మించి సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో పుడతాయి. అలాంటి ఉద్యమాల్లో ఒకటి జనసేనపార్టీ. ఈ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయాన్ని ప్రజా సేవగా చూడాలని తెలిపారు. ఒక ఉద్యమంలో తన వంతు పాత్ర పోషిస్తూ సమాజానికి మేలు చేసే వ్యక్తినే ఉద్యమి అంటారు అని తెలిపారు.

జనసేన పార్టీలో కేవలం నాయకులే కాదు, గ్రామాల్లో పనిచేసే కార్యకర్తల నుండి పార్టీ అధినేత వరకు అందరూ ఉద్యములుగానే పరిగణించబడతారు. ఓటు వేసే ఓటర్ అయినా, సేవా కార్యక్రమాల్లో పాల్గొనే యువకుడు అయినా, సమస్యలపై స్పందించే కార్యకర్త అయినా ? ప్రజల కోసం నిలబడే ప్రతి ఒక్కరూ ఉద్యములే.. పార్టీ తరపున నాయకత్వ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. సమాజ సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారంలో పాల్గొనేలా సభ్యులను తీర్చిదిద్దడం ఈ శిక్షణ లక్ష్యం అని అన్నారు.. ప్రమాదవశాత్తూ మరణం సంభవిస్తే ?5 లక్షల బీమా. రెండు కళ్ళు లేదా రెండు చేతులు లేదా రెండు కాళ్లు కోల్పోతే ?5 లక్షల బీమా. ఒక కన్ను లేదా ఒక చేయి లేదా ఒక కాలు కోల్పోతే ?2.5 లక్షల బీమా. ప్రమాదవశాత్తూ పూర్తి వైకల్యం కలిగితే ?5 లక్షల బీమా అని అదే కాకుండా ప్రమాదంలో గాయపడిన కార్యకర్తలకు ?50,000 వరకు వైద్య చికిత్స బీమా కూడా అందిస్తారు అని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, జనసేన నాయకులు సందు పవన్, పాలంకి సారథి, జనసేన పార్టీ వీర మహిళలు, జనసేన నాయకులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ ఖజానాకు గండిపడ్డాట్లేనా?

**- ప్రభుత్వ డీడీ ల పేరుతో ప్రైవేట్ తరహాలో ఇసుక తరలింపు.**

**- ధర్పల్లి లో ఇసుకపై లావాదేవీలా ముచ్చట హాట్ టాపిక్**

**- కలెక్షన్ ఏజెంట్లుగా మారిన గ్రామపంచాయతీ సిబ్బంది, వీడీసీ.**

**- విషయం బయటకు రావడంతో అప్రమత్తమమైన రెవెన్యూ అధికారులు.**

**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా రూరల్ ధర్పల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ, వీడీసీ ఆధ్వర్యంలో గురువారం కొనసాగిన ఇసుక ట్రాక్టర్ ట్రిప్పుల వ్యవహారం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గ్రామపంచాయతీ,వీడీసీ అన్ని తామై ఇసుక వ్యవహారాలు కొనసాగించగా వారి ఊహగానాలకు చిక్కు ఎదురైంది. ఇసుక తరలింపులు చేపట్టే ప్రాంతంలో గ్రామపంచాయతీ సిబ్బంది తో పాటు వీడిసి సభ్యులు వివిధ రకాల కౌంటర్లను ఏర్పాటు చేసి ఇసుక ట్రాక్టర్ల వద్ద ఏక్స్‌ట్రా డబ్బులను వసూలు చేయడానికి కలెక్షన్ ఏజెంట్లుగా మారిన సంఘటన ధర్పల్లిలో కొనసాగుతున్న తతంగం. ఇంటి నిర్మాణానికై అవసరమగు ఇసుక అనుమతుల కొరకు ఇంటి యజమానులు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడానికి వీలు లేకుండా ప్రత్యేక తరహాలో గ్రామపంచాయతీ హుకుం జారీ చేయడంతో చేసేది ఏమిలేక ఇంటి యజమానులు కొంతకాలంగా ఇసుక లేక ఇంటిపనులు ఆగిపోవడంతో ఇసుక కోసం హడావిడిగా గ్రామపంచాయతీకి చేరుకొని ఒక్కొక్కరు డీడీ ల కోసం వేల రూపాయలను అందజేశారని గ్రామంలో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. ప్రభుత్వ అధికారుల సూచనల మేరకు ఇసుక అవసరమగు ఇంటి యజమానులే నేరుగా రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఒక ప్రక్క సూచిస్తుంటే మరో ప్రక్క మరో తతంగం కొనసాగడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మన ఇసుక వాహనం ప్రభుత్వ పోర్టల్ లో ధర్పల్లి పేరు లేకపోవడంతో ధర్పల్లి రెవెన్యూ అధికారులు ప్రభుత్వ డీడీ లతో ఇసుక తరలింపునకు అనుమతులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఇదే అలుసుగా చేసుకున్న గ్రామపంచాయతీ, వీడీసీ ఇంటి యజమానుల వద్ద ఇసుక ట్రిప్పుల కొరకు ముందస్తుగానే డబ్బులను వసూలు చేస్తూ ఇంటి యజమానులకు బదులుగా, డీడీ లు తామే తీసి అవసరమైన వారికి ఇసుక తరలింపులు చేపడతామని చెప్పడమే కాక ట్రాక్టర్ యజమానులు సైతం చెప్పిన వారికే ఇసుక పోసే విధంగా కఠినమైన ఆంక్షలు విధించడంతో కొందరు ట్రాక్టర్ యజమానులు వారి బందు మిత్రులకు ఇసుకను ఉచితంగా అందివ్వడానికి వీలు పడడం లేదంటూ వారి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. చివరకు రెవెన్యూ అధికారులను తామే చూసుకుంటామని భరోసా కల్పించడంతో నమ్మిన ఇంటి యజమానులకు నిరాశ మిగిలింది. ప్రభుత్వ డీడీ ల పేరుతో కొంత మేరకు అవినీతి జరిగిందని సదరు విలేకరులు రెవెన్యూ అధికారులను ప్రశ్నించగా ఈ కాస్త సమాచారం జిల్లా యంత్రాంగం కు చేరవేయడంతో అవినీతి కుంభకోణం బట్టబయలు కావడంతో స్పందించిన రెవెన్యూ అధికారి ఇసుక తరలింపు ప్రదేశానికి వెళ్లి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను ఎక్కడికి అక్కడే ఆపివేయడంతో ఎక్కడో అవకతవకలు జరిగినాయి అని భావించిన స్థానిక ప్రజలు గ్రామపంచాయతీ, వీడీసీపై పలు విమర్శలు చేయడం ధర్పల్లిలో చర్చనీయ అంశంగా మారింది.




ప్రయివేట్ తరహాలో ప్రభుత్వ డీడీ లు మండల పరిధిలో జరిగిన ఇసుక ట్రిప్పుల లెక్కల విషయంలో స్పష్టత లేకపోవడంతో గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం స్థానికంగా పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది.స్థానికుల సమాచారం ప్రకారం మండల పరిధిలో సుమారు 50 ట్రాక్టర్లు వాగుల ఇసుక కోసం పనులు చేసినట్లు తెలుస్తోంది. ఒక్కో ట్రాక్టర్‌కు సగటున 5 ట్రిప్పులు చొప్పున మొత్తం దాదాపు 250 ట్రిప్పులు జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ట్రిప్పుల ద్వారా సుమారు రూ. 2,93,500 వరకు డబ్బులు వసూలు చేసినట్లు గ్రామాల్లో చర్చ సాగుతోంది. అయితే ఈ మొత్తం ప్రైవేట్‌గా వసూలు అయ్యిందా, లేక ప్రభుత్వ ఖజానాకు జమ అయ్యిందా అనే విషయంలో స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయి.ఇదిలా ఉండగా ట్రిప్పుల ద్వారా వచ్చిన డబ్బుల లెక్కలు ఏమిటి? ఎవరెవరి ద్వారా వసూలు చేశారు? ఆ డబ్బులు అధికారికంగా ప్రభుత్వ ఖాతాలో జమ అయ్యాయా లేదా? అనే ప్రశ్నలు స్థానిక ప్రజలలో వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం బయటకు రావడంతో ధర్పల్లి మండల కేంద్రంలో ఇది హాట్ టాపిక్‌గా మారింది.కొంతమంది గ్రామస్థులు ఈ వ్యవహారంపై సంబంధిత శాఖ అధికారులు సమగ్రంగా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ట్రిప్పుల వివరాలు, వసూలైన డబ్బుల లెక్కలు, ఆ మొత్తాన్ని ఎక్కడికి జమ చేశారనే విషయాలను అధికారికంగా వెల్లడించాలని కోరుతున్నారు. అధికారుల నుండి స్పష్టమైన సమాధానం రాకపోతే ప్రజల్లో అనుమానాలు మరింత పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు స్పందించి పూర్తి వివరాలు వెల్లడిస్తేనే ఈ వ్యవహారంపై ఉన్న సందేహాలు తొలగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం ధర్పల్లి మండలంలో ఈ ఇసుక ట్రాక్టర్ ట్రిప్పుల వ్యవహారం గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య చర్చకు కారణమైంది.

## సునీల్ నాయక్‌ను విచారించిన ఎస్పీ దామోదర్

**గుంటూరు** రఘురామ కృష్ణం రాజు కేసులో ఐపిఎస్ అధికారి సునీల్ నాయక్ విచారణ హాజరైయారు. సి సి ఎస్ పోలీస్ స్టేషన్ విచారణ కొనసాగింది. ఎస్పీ దామోదర్ బృందం విచారించారు. హై కోర్టు ఆదేశాలు మేరకు ఐపీఎస్ సునీల్ నాయక్ విచారణకు వచ్చారు.

## కొత్త పుంతలు తొక్కుతున్న చైన్ స్నాచర్లు

**మల్కాజిగిరి** నగరంలో చైన్ స్నాచింగ్ ఘటనలు కొత్త కొత్త పద్ధతుల్లో జరుగుతున్నాయి. తాజాగా మల్కాజిగిరిలో మరో ఘటన చోటుచేసుకుంది.

న్యూ నల్లకుంటకు చెందిన శ్రీమతి మల్లవజ్జుల పద్మజ (57) ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, ఆమె తల్లి మహంకాళి లక్ష్మీకాంతం (85), మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమన్పేట్లో నివాసం ఉంటున్నారు. నిన్న సాయంత్రం (మార్చి 4వ తేదీ) సుమారు 5 గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులు?ఒక పురుషుడు, ఒక మహిళ, ఒక చిన్న పాప బాధితురాలు లక్ష్మీకాంతం ఇంటికి వచ్చారు. “మాకు మీ ఇంట్లో ఏదైనా పని ఉందా? ఉంటే మీ ఇంట్లోనే ఉండి పని చేసుకుంటాం” అని అడిగారు. ఆమె పని లేదని చెప్పినప్పటికీ, వారిలో ఉన్న మహిళ “పాపకు దాహం అవుతుంది నీళ్లు ఇవ్వండి” అని కోరింది. దాంతో లక్ష్మీకాంతం ఇంట్లో ఉన్న ఫ్రిజ్ దగ్గరకు వెళ్లిన సమయంలో, వెనుక నుంచి వచ్చిన ఆ వ్యక్తి ఆమె నోట్లో గుడ్డ అరవకుండా చేసి క్యూ ఆమె మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు గొలుసును తెంపుకుని అక్కడి నుంచి పరారయ్యాడు.ఈ ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇలాంటి కొత్త పద్ధతుల్లో మోసాలు, చైన్ స్నాచింగ్లు జరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు..

## జర్నలిస్టుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉంది.

**- మంత్రి కొలుసు పార్థసారథి**

**- జర్నలిస్టుల చలో విజయవాడ విజయవంతం**

**విజయవాడ** జర్నలిస్టుల పట్ల తమ కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉన్నామన్నారు రాష్ట్ర పౌర సంబంధాల సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఏపీబీజేఏ) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన “చలో విజయవాడ” కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర నాయకులు తెలిపిన వివిధ సమస్యలపై మంత్రి స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి యధాశక్తి కృషి చేస్తానని పేర్కొన్నారు. జర్నలిస్టుల ముఖ్య సమస్యలన్నింటినీ సీఎంతో చర్చించి పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. “జర్నలిస్టులను విస్మరించం.. నిర్లక్ష్యం చేయం” అని తెలిపారు.

## విజయవాడ దుర్గమ్మ సన్నిధిలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తి :05** రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని చంద్రబాబు నాయుడు మరో 20 ఏళ్లు ముఖ్యమంత్రిగా ప్రజలకు సుపరిపాలన అందించాలని కోరుకున్నట్లు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. విజయవాడకనకదుర్గమ్మ ఆలయంలో గురువారం పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,నియోజవర్గ కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు,నాయకులతో కలసి దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మరో 20 ఏళ్లు ప్రజలకు సుపరిపాలన అందించాలని దుర్గమ్మను కోరుకున్నట్లు తెలిపారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.

రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం లో సంక్షేమం , అభివృద్ధినీ రాష్ట్రానికి రెండు కళ్లులా అమలు చేస్తున్నారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు అంతా మంచి జరగాలని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు విజయవాడ కనకదుర్గమ్మను కోరుకున్నారు.

## పలు అయిల్ మిల్లులపై విజిలెన్స్ దాడులు

**పల్నాడు**నరసరావుపేటలో పలు ఆయిల్ మిల్లులపై విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసారు. ఆయిల్ మిల్లు,గోడౌన్ లలో తనికీలు చేసి శాంపిల్స్ ని సేకరించారు. విజిలెన్స్ ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులతో మిల్లులకు తాళాలు వేసి యజమానులు వెళ్లిపోయారు. త్వరలో చిలకలూరిపేటలో ఇలాంటి దాడులు జరిగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. చిలకలూరిపేటలో ప్రముఖ ఆయిల్ మిల్లులో కల్తీ వ్యవహారంపై కుప్పలు కుప్పలుగా ఫిర్యాదులు వెళుతున్నడంతో తనిఖీలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి

## శ్రీ చైతన్య నవోదయ స్కూల్ గుర్తింపుని రద్దు చేయాలి



**అమరావతి** తమ కుమారుడి మృతి పట్ల తమకు న్యాయం చేయాలని అసెంబ్లీ వద్ద తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. సింగరాయకొండ మండలంలోని శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ విద్యార్థి తౌషిక్ మృతి చెందాడు. తమ కుమారుడిని చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేసారు. ఐదు నిమిషాల ముందు నవ్వుతు మాట్లాడిన అబ్బాయి ని చంపేసారంటున్నారు. స్కూలు యజమాన్యం, విద్యాశాఖ, పోలీసు యంత్రాంగం కుమ్మక్కై కేసును నీరుగారుస్తున్నారంటున్నారు. శ్రీ చైతన్య నవోదయ స్కూల్ గుర్తింపుని రద్దుచేయాలని డిమాండ్స్ చేసారు. అసెంబ్లీ వద్ద ఆందోళన చేస్తున్న తల్లిదండ్రులను పోలీసులు అరెస్టు చేసారు. పోలీసులు అరెస్ట్ చేయడంతో చిన్నారులు భయభ్రాంతులకు గురైయారు. ప్లీజ్ ఆంటీ వదిలేయండి అంటే అంటూ పోలీసులు చిన్నారులు వేడుకున్నారు. అరెస్ట్ చేసిన వారిని తుళ్లూరు పోలీస్ స్టేషన్ తరలించారు.

## బన్సీలాల్ పేటలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటన

**హైదరాబాద్** అప్పుడే మంచినీటి సమస్యలు విద్యుత్ కోతలు మొదలయ్యాయని, వేసవికాలం సమీపిస్తున్న ముందస్తు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమవుతుందంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు.. సికింద్రాబాద్ బన్సిలాల్ పేట్ చాచా నెహ్రూ నగర్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బస్తీ పర్యటన నిర్వహించారు.. ఈ సందర్భంగా పలు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తుండగా టిఆర్ఎస్ నేతలు అడ్డుపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే ,కార్పొరేటర్ లేకుండా ప్రారంభోత్సవం చేయడం సరైనది కాదంటూ వాగ్వాదం కు దిగడం తో, తాను కేవలం బస్తీ పర్యటనకు వచ్చానని ప్రారంభోత్సవాలు చేసేది లేదంటూ కిషన్ రెడ్డి వారికి నచ్చ చెప్పారు.. బస్తీలో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకోవడంతో పాటు, మంచినీటి కుళాయిలను ప్రారంభించి, నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీ హాల్ను సందర్శించారు. ప్రధాన కూడలి లో బీజేపీ జెండా ఎగరవేయడంతో పాటు, స్థానిక సమస్యలు తీర్చే బాధ్యత తనదంటూ హామీ ఇచ్చారు.. డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపుతామంటూ ప్రకటించే, ఆ మాటని సీఎం మర్చిపోయారని, బస్తీలో విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు.. మున్సిపల్ శాఖను తన వద్ద పెట్టుకొని, ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం లేదంటూ, సీఎం పనితీరుపై కిషన్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు

## కారు ప్రమాదం స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ



**నిజామాబాద్** నిజామాబాద్ నగరంలో బైపాస్ రోడ్డులో [illegible] తెల్లవారుజామున కారు అజాగ్రత్తగా నడిపి, పల్టీ కొట్టిన సంఘటన స్థలాన్ని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పరిశీలించారు. కామారెడ్డి జిల్లా దోమకొండ ప్రాంతానికి చెందిన చింతల శ్రీనివాస్ ఇటుకల బట్టి వ్యాపారస్తుల వద్ద పని చేస్తున్నారు. కార్మికులు నాందేడ్ కు ఫ్యామిలీ విషయం మాట్లాడడం కోసం వెళ్లి తిరిగి ప్రయాణం అవుతున్న సందర్భంలో గురువారం తెల్లవారుజామున నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బైపాస్ రోడ్డు ప్రాంతంలో గల మారుతి ఈకో టి.ఎస్ 17 కె 0762 గల వాహనమును కారు డ్రైవర్ అతివేగముగా అజాగ్రత్తగా నడపడం వలన కెనాల్ పై నుంచి క్రిందపడి మూడు పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించారు. . నలుగురికి తీవ్ర గాయాలు కాగా వారిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది . మిగతా ఇద్దరు మామూలు గాయాలతో బయటపడ్డారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కారు డ్రైవర్ అతివేగముగా అజాగ్రత్తగా నడపడం వలన ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని , ముఖ్యంగా బైపాస్ రోడ్డులో అతివేగముగా వాహనాలు నడపరాదని హెచ్చరించారు.ఈ కార్యక్మంలో డిచ్పల్లి ఎస్సై ఎండి ఆరిఫ్ , నిజామాబాద్ రూరల్ ఎస్హెచ్ఓ శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# 8న ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**- మంత్రులు సవిత, సంధ్యారాణి హాజరుకానున్న సీఎం చంద్రబాబు**
**- మహిళల ఉపాధి కల్పనే లక్ష్యం 36 ఎంవోయూలు**
**- నాలుగు ఎన్ఆర్ఎల్ఎం క్లస్టర్ల ప్రారంభం డ్వాక్రా సంఘాలకు చెక్ ల పంపిణీ**
**- మహిళా లబ్ధిదారులకు వాహనాల అందజేత : మంత్ర సవిత**



**అమరావతి(ప్రశ్న న్యూస్)** ఈ నెల 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు మంత్రులు ఎస్.సవిత, గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. అమరావతిలోని పేరెడ్స్ గ్రౌండ్ లో జరగనున్న ఈ వేడుకల సందర్భంగా మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా 36 ఎంవోయూలు చేసుకోనున్నట్లు తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో సెర్ప్, చేనేత, జౌళి శాఖ, సీఆర్డీయే, గుంటూరు జిల్లా అధికారులతో మంత్రులు సవిత, సంధ్యారాణి సమావేశం నిర్వహించారు. అమరావతిలోని పేరెడ్స్ గ్రౌండ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ వేడుకలను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబునాయుడు హాజరు కానున్నారన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మేలు కలిగేలా పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టనున్నారన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలు తీర్చిదిద్దే క్రమంలో పలు ఒప్పందాలు చేసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. సీఎం సమక్షంలో 36 ఒప్పందాలు చేసుకోబోతున్నట్లు వెల్లడించారు. డ్వాక్రా మహిళలతో ల్యాప్ టాప్ బ్యాగులు, క్యారీ బ్యాగులు, రెడీ మేడ్ దుస్తుల తయారీకి శిక్షణివ్వడదానికి సెర్ప్ తో ఆప్కో ఒప్పందం చేసుకోనున్నట్లు తెలిపారు. సీఎం చేతుల మీదుగా నాలుగు ఎన్ఆర్ఎల్ఎం క్లస్టర్లను ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఎమ్మిగనూరు(కర్నూలు), చీరాల(బాపట్ల), రాజాం(విజయనగరం), పొందూరు(శ్రీకాకుళం)లో ఈ క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నామన్నారు. మహిళా దినోత్స వేడుకల సందర్భంగా 23 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా డ్వాకా మహిళా సంఘాలకు రుణాల అందజేయనున్నామన్నారు. మిల్లెట్ కార్ట్ లు 2, ఎగ్ కార్ట్ లు 5, రైతు బజారు వ్యాన్ 1, బొలెరో వాహనాలు రెండు, ఆటోలు 5, ట్రాక్టర్లు 5, ర్యాపిడో ద్విచక్ర వాహనాలు 5 మహిళ లబ్ధిదారులకు సీఎం చంద్రబాబునాయుడు అందజేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు, ఫ్రీ బస్, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాలు అమలు చేశామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రధాన ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖా రాణి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్య కుమారి, సీఆర్డీయే అడిషనల్ కమిషనర్ భార్గవ్ తేజ, గుంటూరు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లారా ఆటిజం చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్

# ఆధ్వర్యంలో రేషన్ కిట్ల పంపిణీ

**– ముఖ్య అతిథిగా విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ**





విశాఖపట్నం(ప్రశ్న న్యూస్) సమాజంలో అండగా నిలిచే సేవా కార్యక్రమాలు పెరుగుతున్న నేపథ్యంలో వృద్ధులు, నిరుపేదలకు సహాయంగా రేషన్ కిట్లు మరియు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. లారా ఆటిజం చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ మరియు బ్రైట్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ద్వారక ప్రాంతంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఐపీఎస్ హాజరై వృద్ధులకు రేషన్ కిట్లను అందజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు సంస్థ ప్రతినిధులు ఆహ్వానం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో నిరుపేదలు, వృద్ధులు, భిక్షాటన చేస్తున్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. విశాఖపట్నంలో భిక్షాటన నిర్మూలనకు, నిరాశ్రయుల పునరావాసానికి పోలీస్ శాఖ చొరవతో గతంలో జ్యోతిర్గమయ పునరావాస కార్యక్రమంకార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం ద్వారా చీకటిలో ఉన్న యాచకులను వెలుగులోకి తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతోందని, వారిని రక్షించి ఆశ్రయ గృహాలలో వసతి కల్పించి వారికి కొత్త జీవితం ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. అలాగే సమాజంలో స్వచ్ఛంద సంస్థలు చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఎంతో ఆదర్శప్రాయమని ఆయన ప్రశంసించారు. వృద్ధులు, నిరుపేదలకు ఆహారం, అవసరమైన సహాయం అందించడం ద్వారా మానవత్వం నిలబెడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో ప్రజలు, సేవా సంస్థలు మరింతగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లారా ఆటిజం చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ చైర్మన్ డాక్టర్ శిల్ప మాట్లాడుతూ సమాజంలోని బలహీన వర్గాలకు సహాయం చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ప్రముఖ సినీ నటుడు సోను సూద్ ప్రముఖులు నీతీ గోల్ సేవా స్ఫూర్తితో సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని బ్రైట్ లైఫ్ సేవా ట్రస్ట్ స్థాపకులు డాక్టర్ ప్రసన్న కుమార్ తెలిపారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడంలో సోను సూద్, నీతీ గోల్ చూపిస్తున్న మానవతా దృక్పథం తనకు ప్రేరణగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా తన ఆధ్వర్యంలో బ్రైట్ లైఫ్ సేవా ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలోని నిరుపేదలు, వృద్ధులు, అనాథలు అవసరమైన వారికి సహాయం అందించడం ట్రస్ట్ ముఖ్య లక్ష్యమని వివరించారు. ముఖ్యంగా ఆహార పంపిణీ, వైద్య సహాయం, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ వంటి కార్యక్రమాలను చేపట్టి అనేక మందికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి జె. కనక దుర్గా లక్ష్మీ, న్యూస్ వన్ రాష్ట్ర సమన్వయకర్త దామోదర గోవింద్, ప్రగాఢ శ్రీనివాసు, వృద్ధులు, సేవా సంస్థ ప్రతినిధులు స్థానికులు పాల్గొన్నారు

# పరస్పర అవగాహనతో నవ దంపతులు అభినవ్ - ప్రణవి సమాజంలో ఆదర్శ దంపతులుగా నిలవాలి

**- విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు : చెల్లోజు రాజు**
**- అదనపు కలెక్టర్ కుమారుని వివాహ వేడుకకు చెల్లోజు రాజు హాజరు - నవ దంపతులకు ఆశీస్సులు**





**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** గతంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేసి ప్రస్తుతం గద్వాల జిల్లా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మంతెన లక్ష్మీనారాయణ -- శ్రీదేవి దంపతుల ప్రథమ పుత్రుడు అభినవ్ - డాక్టర్ ప్రణవి వివాహ వేడుక గురువారం ఘనంగా జరిగింది. ఈ వివాహానికి విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లోజు రాజు వనపర్తి ఎమ్మెల్యే, మాజీ మంత్రి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిన్నారెడ్డి,మహబూబ్ నగర్ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, కరీంనగర్ వాస్తవ్యులు, విశ్రాంత కలెక్టర్ సంకిడి ప్రభాకర్ రెడ్డి, విశ్రాంత కలెక్టర్ ముద్దసాని పురుషోత్తం రెడ్డి, కార్పెంటర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు వడకాపురం మురళి లతో కలిసి హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చెల్లోజు రాజు మాట్లాడుతూ వివాహ బంధం జీవితంలో అత్యంత పవిత్రమైందన్నారు. అభినవ్ -- ప్రణవి దంపతులు పరస్పర అవగాహనతో, ఆనందంగా కుటుంబ జీవితం కొనసాగిస్తూ సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఇద్దరి జీవితాలు సుఖసంతోషాలతో నిండాలని, కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ పరిషత్ అధ్యక్షులు బ్రహ్మశ్రీ కవుల జగన్నాథం, పెద్దపల్లి జిల్లా ఐక్య సంఘం అధ్యక్షులు భీమజు సురేందర్, ఐక్య సంఘం సీనియర్ నాయకులు, బీసీ సంఘం జేఏసీ నాయకులు కుందారపు గణేష్ చారి,సంఘం సీనియర్ నాయకులు అనంతోజు బ్రహ్మచారి, లాల్ కోట వెంకటాచారి, విశ్రాంత సబ్ ఇన్స్పెక్టర్, మాజీ సర్పంచ్ మారోజు సుదర్శన చారి, మాతృ సంఘం రాష్ట్ర నాయకులు మదన్మోహన్, పెద్దపల్లి జిల్లా యూత్ ఐక్య సంఘం అధ్యక్షులు గర్రెపల్లి క్రాంతి కుమార్,తదితరులు పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు ఆశీర్వాదాలు అందించారు.

# ఆశా కోర్కెల పరిష్కారం పట్ల సానుకూలంగా ఉన్నాం



**అమరావతి(ప్రశ్న న్యూస్)** ఆశాల వర్కర్ల కోర్కెల పరిష్కారంపట్ల కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ముఖ్య ప్రతినిధులతో సచివాలయంలోని తన ఛాంబరులో గురువారం సాయంత్రం సమావేశమై వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆశాల పనితీరు సంతృప్తికరంగా ఉందని, క్షేత్రస్థాయిలో వైద్య సేవలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే ఉద్యోగ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచిందన్నారు ప్రసూతి సెలవులు (6 నెలలు) మంజూరు చేసిందని పేర్కొన్నారు అంతేకాకుండా ఉద్యోగ విరమణ చేసిన వారికి గ్రాట్యూటీ కూడా ఇస్తున్నామని తెలిపారు. ఆశాల పనితీరును గుర్తించి, వారి నుంచి అభ్యర్ధనలు రాక మునుపే ప్రభుత్వం సానుకూల ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ఇది కూటమి ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమని పేర్కొన్నారు.

### ప్రభుత్వ నిర్ణయాలపై సంతోషంగా ఉన్నాం.. ఆశా ప్రతినిధులు

ఈ సందర్భంగా ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి, ఇతర ప్రతినిధులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగ విరమణ వయసు పెంపు, ప్రసూతి సెలవుల మంజూరు, గ్రాట్యూటీ చెల్లింపులపై ఉత్తర్వులు ఇవ్వడంపట్ల ఆశాలు సంతోషంగా ఉన్నారని తెలిపారు ప్రసూతి సెలవులు మహిళలకు బాగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు ఆశాలకు కనీస వేతనం చెల్లించాలని, జాబుచార్టు ప్రకారమే విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని, ఖాళీగా ఉన్న ఆశాల పోస్టులు భర్తీచేయాలని, బీమా సౌకర్యాన్ని కల్పించాలని మంత్రికి విజ్ఞప్తిచేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, ఆశాల విధుల పర్యవేక్షణ అధికారి, సీఏఓ ప్రకాష్ రావు, మరో సీనియర్ అధికారి శ్యామల కూడా పాల్గొన్నారు.

# బోయినిపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

**- సంఘం ఐక్యతకు, అభివృద్ధికి కృషి చేస్తా**
**- విశ్వబ్రాహ్మణ మండల నూతన అధ్యక్షులు : పోలోజు జగదీశ్వర చారి**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలోని శ్రీ పోచమ్మ అమ్మవారి సన్నిధిలో గురువారం విశ్వబ్రాహ్మణ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా పోలోజు జగదీశ్వర చారి, ప్రధాన కార్యదర్శిగా ఎదులపురం ప్రభాకర్ చారి, కోశాధికారిగా బోగోజు గంగాధర్ చారి, గౌరవ అధ్యక్షుడిగా పుప్పాల దేవయ్య చారి లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సనుగుల సత్యం చారి,ఉధారి నరసింహా చారి, బోగోజు ఆంజనేయులు హాజరయ్యారు. ముఖ్య సలహాదారులుగా బోగోజు భూమయ్య చారి,బోగోజు ఆంజనేయులు చారిలను నియమించారు. ఉపాధ్యక్షులుగా మొగులోజు లక్ష్మిరాజం చారి, బూరుగుపల్లి నరేష్ చారిలను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా చిలుమూరి రమేష్, నాగసముద్రం లక్ష్మణ్, బూరుగుపల్లి రమేష్, రాజూరి రాములు, విశ్వనాథ రాజేశం, నర్సింగ్, నాగభూషణంలను ఎంపిక చేశారు. ఇతర కార్యవర్గ సభ్యులుగా బోగోజు శేఖర్ పరమేశ్వర చారి, బోగోజు ప్రసాద్, మొగులోజు ఆంజనేయులు, రాజూరి కిరణ్, బూరుగుపల్లి శ్రీనివాస్ చారి, రాజేందర్, సత్తయ్య, కుంబోజు లక్ష్మణ్, సదానంద చారి, అక్కపెల్లి సత్తయ్య, అక్కపెల్లి శంకరయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షులు పోలోజు జగదీశ్వర చారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘ ఐక్యతకు ప్రాధాన్యత ఇస్తూ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. సంఘ అభివృద్ధి కోసం అందరి సహకారంతో ముందుకు సాగుతామని, మండలంలోని విశ్వబ్రాహ్మణ కుటుంబాల సంక్షేమానికి తాము కట్టుబడి పనిచేస్తామని అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# మనీష - పర్శరాం వివాహ వేడుకకు ప్రజాప్రతినిధుల హాజరు - ఆశీస్సులు



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ దొబ్బల లక్ష్మి కుమార్తె మనీష--పర్శరాం వివాహ కార్యక్రమం గురువారం శుభాకాంక్షల మధ్య ఘనంగా జరిగింది. ఈ వేడుకకు గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య, ఉపసర్పంచ్ పొత్తూరి శైలజ - రాజు,పాలకవర్గ సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ కల్లెపల్లి సతీష్, వార్డు సభ్యులు దమ్మ వెంకటరమణ,జోగు శంకర్, సుంకపాక అనిల్, కుల పెద్దమనుషులు కొంకటి మధు, మాజీ ఎంపీపీ మధు తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వివాహ వేడుకను ఆనందంగా జరుపుకున్నారు.

# ఉప్పల్ నియోజకవర్గ జర్నలిస్టుల సంక్షేమంకు కృషి చేస్తా

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి - కన్నుల పండుగ కాప్రా ప్రెస్ క్లబ్ పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవం**





**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గం జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కమ్యూనిటీ హాల్లో కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం పదవీ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు నిరంతరం అందుబాటులో ఉంటానని, సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా రాయాలని సూచించారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ జర్నలిస్టులతో ఉద్యమ కాలం నుంచి మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చర్లపల్లి మాజీ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి మాట్లాడుతూ జర్నలిస్టులు నిష్పక్షపాతంగా వార్తలు రాయాలని సూచించారు. జర్నలిస్టులకు కష్టసుఖాల్లో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాప్రా మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి మాట్లాడుతూ జర్నలిస్టులు గత దశాబ్దకాలంగా తాను చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రచారం కల్పించి తన ఉన్నతికి ఎంతో దోహదం చేశారని ప్రశంసించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి కాప్రా జర్నలిస్టులతో సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జ్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, టీటీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరుగొండ సతీష్ బాబు, బిజెపి డివిజన్ అధ్యక్షురాలు తుమ్మల సంధ్యారెడ్డి, చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్, బిజెపి సీనియర్ నాయకులు అంబటి వెంకటాచలం, కనుకుల రజనీకాంత్ రెడ్డి, జీవీఎన్ రావు, సుడుగు మహేందర్ రెడ్డి, బిజెపి హెచ్.బి కాలనీ డివిజన్ అధ్యక్షుడు రామ్ ప్రదీప్, సంపత్ రావు, రేగొండ వెంకులు, బిఆర్ఎస్ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, మురళి పంతులు, బిఆర్ఎస్ కాప్రా డివిజన్ అధ్యక్షుడు బైరి నవీన్ గౌడ్, బిఆర్ఎస్ హెచ్ బి కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్ కరిపే, బిఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకురాలు షేర్ మణమ్మ, బిఆర్ఎస్ నాయకులు గోగికర్ శివకుమార్, ఎస్ఎ. రహీం, రేగళ్ల సతీష్ రెడ్డి, శివసేన రాష్ట్ర కార్యదర్శి పూస శ్రీనివాస్, బిజెపి నాయకులు సుర్వి శ్రీనివాస్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం. శివానంద్, బిఆర్ఎస్ నాయకులు సుంకర సుశీల్, ఆర్యవైశ్య సంఘం నాయకులు గంప కృష్ణ గుప్తా, రేబెల్లి శ్రీనివాస్ గుప్తా, తిరుమల నగర్ కాలనీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మహాత్మా గాంధీనగర్ కాలనీ అధ్యక్షులు బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ మాజీ పారా మిలిటరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుర సైదయ్య గౌడ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### భవాని నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

భవాని నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు జి. కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. చిరంజీవి, కోశాధికారి సిహెచ్ వి. రామరాజు, ఉపాధ్యక్షులు బివి పుల్లారావు, కె. హనుమయ్య, సంయుక్త కార్యదర్శులు ఎన్. సదాలక్ష్మి, టి శ్రీనివాస్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్. అశోక్ రెడ్డి, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ జి వెంకట్ రెడ్డి, సలహాదారులు వి. శేఖర్, వి. శ్రీరాములు, బి. శ్రీనివాస్ గుప్తా, ఎన్.జి. బాల గంగాధర్ రావు, పి. శివప్రసాద్, ఎన్. సురేందర్, కాలనీ నాయకులు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

### గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం..

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కమిటీని ఘనంగా సన్మానించారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షులు గున్నా రాజేందర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి యానాల ప్రభాకర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం. మధు, సుభాష్ చంద్రబోస్, ప్రభాకర్ తదితరులు హాజరై ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు.

### ఘనంగా పదవీ ప్రమాణ స్వీకారం..

కాప్రా ప్రెస్ క్లబ్ కార్యవర్గంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు ఏంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్, అధ్యక్షులుగా మెరుగు చంద్రమోహన్, ఉపాధ్యక్షులుగా యావాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్, గార్లపాటి శ్రీనివాస్ రావు, గోవిందుకుంట్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ముత్యం ముఖేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా డి. శ్రీనివాస్, కె. వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఓ. నరసింహ, కీర్తి శ్రీనివాస్, కోశాధికారి రామచంద్రమూర్తి, కార్యవర్గ సభ్యులుగా గంగి కృష్ణ, బుడంపల్లి నిరంత్ గౌడ్, తొడుపునూరు బాలకృష్ణ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జి కె శ్రీనివాస్, స్వప్న, వాణి, సీనియర్ జర్నలిస్టులు పటేల్ నరసింహ, యాట రాజు, వెంకటాపురం రవి, రామకృష్ణ, శ్రీహరి, రవి యాదవ్, వాసు, ఎండి. రియాజ్, మహేష్ పాల్గొన్నారు.

# గీత దాటితే వాత తప్పదు


గ్రామ పంచాయతి కార్యాలయము - హొన్నాజిపేట్

OFFICE OF THE GRAMA PANCHAYATH - HONNAJIPET

**దర్పల్లి(ప్రశ్న న్యూస్ )** నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండల్ హొన్నాజిపేట్ గ్రామంలో కొత్త గా ఇల్లు నిర్మించాలంటే గ్రామపంచాయతీ, వీడిసి నుండి అనుమతి పొందాలి అనుమతి లేకుండా టాయిలెట్, ర్యాంప్, మెట్లు, కాంపౌండ్ వాల్, ఇతర నిర్మాణాలు చేయాకూడదు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం అనుసరించి అనుమతులు పొందవలెనన్నారు, పై నియమాలు పాటించకుండా ర్యాంప్, మెట్లు, డ్రైనేజీ లాంటి కొత్త నిర్మాణాలు చేపట్టిన సొంతదారుడు, లేదా మేసిత్రి కి ?1,00,000 (ఒక లక్ష రూపాయలు) వరకు జరిమాన విధించబడును లేదా నిర్మాణ పనులు నిలపివేయబడతాయి. ఈ కట్టుబడి కి గ్రామపంచాయతీ పాలకవర్గం, వీ డి సి కలిసి నిర్ణయించిన ఈ నిబంధనకు వ్యతిరేకంగా మాట్లాడినట్లయితే వారికి కూడా జరిమానా విధించబడుతుందనీ అంటున్న గ్రామపంచాయతీ విడిసి

# సెక్స్ వర్కర్ల హక్కుల కోసం, జాగ్రత్త కోసం ఎల్లప్పుడూ అందుబాటులో నిజామాబాద్ జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య




**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** తప్పని పరిస్థితుల్లో ఎంచుకున్న ఈ సెక్స్ వృత్తిని ఈ తరంతో వదిలి భవిష్యత్ తరాలకు పునరావృతం కాకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నిజామాబాద్ జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య , జిల్లా సంక్షేమ అధికారిని డి.పద్మ అనిల్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సిపి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలీస్ శాఖ మహిళ సెక్స్ వర్కర్ల హక్కుల కోసం వారి జాగ్రత్త కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని వారు చెప్పారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడి లో గల స్నేహ సొసైటీ పర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి టార్గెట్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య జిల్లా సంక్షేమ అధికారి డి పద్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తప్పని పరిస్థితుల్లో ఈ వృత్తిని ఎంచుకోనీ తమ కుటుంబాన్ని పోషించుకోవడం జరుగుతుందని తెలిపారు.. కానీ ఇదే వృత్తిపై ఆధారపడి జీవనం పూర్తిగా కొనసాగించరాదని సూచించారు. ఈ వృత్తి మీ తరం వరకే ఆగిపోవాలని తెలిపారు. తమ పిల్లలు కూడా ఈ వృత్తిని ఎంచుకొని వారి బంగారు భవిష్యత్తును పాడుచేసుకోకుండా చూసే బాధ్యత తల్లిదండ్రులుగా మీపై ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అలాగే సెక్స్ వర్కర్లకు ప్రత్యేకమైన హక్కులు ఉన్నాయన్నారు. మీ హక్కుల కోసం పోలీస్ శాఖ , షీ టీమ్ , భరోసా సెంటర్ అందుబాటులో ఉందని తెలిపారు.

. తమ వద్దకు వచ్చే వారు డ్రగ్స్ గంజాయి ఇతరత్రా మత్తు పదార్థాలు వాడి రావడం జరుగుతుందని అటువంటి సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే కొంతమంది తమ వద్దకు వచ్చే వారి పట్ల దౌర్జన్యాలకి హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో పాల్పడుతూ ఉండడం జరుగుతుందని అలాంటి దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్నేహ టీ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ సిద్దయ్య , జిల్లా వయోజన విద్య సహాయ సంచాలకులు ఏ పురుషోత్తం మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఏ. వికాస్, డిపిఎం సుధాకర్, సిపిఓ మొయిజ్ అహ్మద్ ,సఖి సెంటర్ అడ్మినిస్ట్రేషన్ భానుప్రియ, స్నేహ సొసైటీ గవర్నింగ్ బాడీ సభ్యులు,తాటి వీరేశం గుప్తా, ప్రాజెక్ట్ ఆఫీసర్ వయోజన విద్య వెంకటేశ్వరరావు తదితరులు స్నేహ టి ఐ ప్రాజెక్ట్ మేనేజర్ శివ , ఎస్ ఎస్ కె మేనేజర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశేష సేవలు అందించిన సిబ్బంది ని , పీర్ ఎడ్యుకేటర్లను ఆఫీస్ సిబ్బందిని , మహిళా సెక్స్ వర్కర్లను సన్మానించడం జరిగింది.

# శివ స్వామి నీ ద్వంద వైఖరి వదులు

**- ఫిల్మ్ నగర్ ఆలయ స్థలం విషయంలో నువ్వు చెప్పిందేంటి చేసిందేంటి**


**- బిల్డర్లతో చేసుకున్న అగ్రిమెంట్లను బయట పెట్టు**

**- రాష్ట్రీయ వానరసేన డిమాండ్**



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** ఫిల్మ్ నగర్ హనుమాన్ ఆలయం విషయంలో శివస్వామి బిల్డర్లతో చేసుకున్న అగ్రిమెంట్లను బయట పెట్టాలని రాష్ట్రీయ వానరసేన డిమాండ్ చేసింది. ఆలయం కూల్చిన అదే స్థలంలో తిరిగి నిర్మిస్తామని చెప్పి బిల్డర్లతో రెండు అగ్రిమెంట్లు చేసుకుని హిందూ సమాజాన్ని , స్థానిక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని రాష్ట్రీయ వానరసేన ఆరోపించింది. రెండు వేల గజాల్లో ఆలయం నిర్మిస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం కేవలం పదమూడు వందల గజాల్లోనే నిర్మాణం జరుగుతుందని వారు తెలిపారు. ఈ విషయంపై రాష్ట్రీయ వానరసేన ప్రశ్నించగా "దమ్ముంటే వచ్చి చర్చిద్దాం" అని శివస్వామి చెప్పడంతో, రాష్ట్రీయ వానరసేన సభ్యులు ఆయన కార్యాలయానికి వెళ్లి బహిరంగ లేఖ ఇవ్వడానికి ప్రయత్నించారు. అయితే శివస్వామి ఆలేఖను స్వీకరించడానికి సంసిద్ధత చూపకపోవడంతో రాష్ట్రీయ వానరసేన సభ్యులు ఆ లేఖను కార్యాలయ గోడకు అతికించారు. ఈ సమయంలో శివస్వామి బయటకు రాకుండా లోపలే ఉండి తన అనుచరులను బయటకు పంపించి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించారని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా, రాష్ట్రీయ వానరసేన సభ్యులు నా ఆశ్రమం ముందు గోడవ చేస్తున్నారని పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు కార్యాలయం లోపలికి వెళ్లకుండా బయటనే నిరసన వ్యక్తం చేసినట్లు రాష్ట్రీయ వానరసేన సభ్యులు తెలిపారు.

# ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 866 మంది గైరాజర్



**మేడ్చల్( ప్రశ్న న్యూస్ )** ఇంటర్మీడియెట్ పరీక్షలలో భాగంగా గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రథమ సంవత్సరం మ్యాథ్స్, జువాలజీ, హిస్టరీ పేపర్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు జిల్లా మొత్తంగా 61137 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండాగా, 60271 మంది విద్యార్థులు హాజరయ్యారని, 866 మంది విద్యార్థులు గైరాజర్ అయ్యారని తెలిపారు. ఏలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా మొత్తంగా పరీక్ష ప్రశాంతంగా జరిగిందని వివరించారు.

# కాంగ్రెస్ తోనే పేదల జీవితాల్లో వెలుగు

**- ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మణికంఠ గౌడ్**



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ తోనే పేదల జీవితాల్లో వెలుగు వస్తుందనిమాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నేత రామన్న గారి మణికంఠ గౌడ్ పేర్కొన్నారు. మేడ్చల్ సర్కిల్ పరిధి కింది బస్తి పరిధిలోని కామన్ కంత లో సురోళ్ల ప్రశాంతి కొత్తగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నేత రామన్న గారి మణికంఠ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మణికంఠ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం పేదల కోసం ఆలోచించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పేదల జీవితాల్లో వెలుగు నింపాలన సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. ఇది పేదలకు వరమని , ఇదేవిధంగా ఎన్నికల సమయంలో పేదల కోసం ఇచ్చిన హామీలను దాదాపు పూర్తి చేసిందని ముఖ్యంగా ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పేద ప్రజలు ఆనందంగా ఉండాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తాను అడగగానే 60 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని మణికంఠ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మోనార్క్, సాయి, నవీన్,సాయిరాం, వినోద్, దను తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలు ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** బోధన్ పట్టణంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. బోధన్ లోని విజేత జూనియర్ కళాశాల, ఉషోదయ, విద్యా వికాస్ జూనియర్ కాలేజీలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో అందుబాటులో ఉన్న తాగునీరు, టాయిలెట్స్ వంటి సౌకర్యాలను పరిశీలించారు. సీసీ కెమెరా నిఘాలో పరీక్షలు జరుగుతున్నాయా లేదా అని గమనించారు. పలు కేంద్రాలలో లోపాలను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బోధన్ పట్టణంలోని అన్ని పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి తనకు వివరాలు తెలియజేయాలని డీ.ఐ.ఈ.ఓ రవికుమార్ ను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు కూడా సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తేకుండా, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బాలికలను మహిళా సిబ్బంది తనిఖీ చేసే ప్రక్రియకు సహకారం అందించాలని ఏ ఎన్.ఎం లకు సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

# అక్రమ నిర్మాణాలలో ముఖ్యమంత్రి వాటా ఎంత.?

## ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్

**- టోలీచౌకి ప్రమాదానికి అక్రమ నిర్మాణాలే కారణం**

**- జిహెచ్ఎంసి, హైడ్రా అధికారులు సమాధానం చెప్పాలి**

**- మున్సిపల్ శాఖను నిర్వహించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలం**

**- ప్రాణాలు తీస్తున్న అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోలేని సీఎం రేవంత్ రెడ్డి**

**- మున్సిపల్ శాఖ లో అవినీతి అక్రమాలు వెయ్యి శాతం పెరిగిన పట్టింపు లేని కాంగ్రెస్ ప్రభుత్వం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అక్రమ నిర్మాణాలతో ప్రజల ప్రాణాలు పోతుంటే కఠిన చర్యలు తీసుకొని కట్టడి చేయవలసిన ముఖ్యమంత్రి నిమ్మకు నీరతనట్లు వ్యవహరిస్తున్నారని అక్రమ నిర్మాణాలలో ముఖ్యమంత్రి వాటా ఎంతో చెప్పాలని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఘాటుగా ప్రశ్నించారు. టౌన్ ప్లానింగ్ అవినీతి అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవలసిన ముఖ్యమంత్రి ఎందుకు చోద్యం చూస్తున్నారని ప్రజల ప్రాణాలు అంటే ముఖ్యమంత్రికి పట్టింపు లేదా అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ టోలీచౌకి కాలనీలో ఏడవ అంతస్తు నుంచి ఇద్దరు కిందపడి మృతి చెందిన ఘటన తీవ్ర విషాదకరమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్ అన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో రోడ్డు మీద ఉన్న ఆటో, కారులో ఉన్న వ్యక్తులు కూడా తీవ్రంగా గాయపడడం ఆందోళనకరమన్నారు. గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. 300 గజాలు కూడా లేని స్థలంలో 7 అంతస్తుల భవన నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారో జిహెచ్ఎంసి కమిషనర్, ఉన్నత అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రశ్నించారు. నగరంలో ఎక్కడ చూసిన విస్తృతంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్లు, హైడ్రా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. లంచాలు తీసుకుంటూ అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చి ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారని విమర్శించారు. అక్రమ నిర్మాణాలలో జోనల్ కమిషనర్లకు భారీగా వాటాలు అందుతున్నాయని అందుకోసమే పత్రికల్లో కథనాలు వచ్చిన చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ఇటీవలి కాలంలో అగ్ని ప్రమాదాలు, నిర్మాణ ప్రమాదాలు పెరుగుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పేదల ఇళ్లను కూల్చడంలో బిజీగా ఉన్న ప్రభుత్వం, పెద్దఎత్తున జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై మాత్రం మౌనం పాటిస్తోందని మండిపడ్డారు. టోలీచౌకి ఘటనపై జిహెచ్ఎంసి అధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, ఏసిపి సెక్షన్ ఆఫీసర్, న్యాక్ ఇంజనీర్, చైన్ మెన్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.1 కోటి నష్టపరిహారం ప్రకటించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ వ్యవహారాలపై తప్ప ప్రజల ప్రాణాల భద్రతపై శ్రద్ధ లేదని ఈ ఘటన మరోసారి స్పష్టం చేసిందని ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్ తీవ్రంగా విమర్శించారు.

# హీరోయిన్ల డ్రెస్సింగ్‌పై వివాదం

## ఘాటుగా స్పందించిన వరలక్ష్మీ శరత్ కుమార్



హీరోయిన్ల డ్రెస్సింగ్‌పై ఇటీవల నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు పెద్ద వివాదానికి దారితీసిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో కూడా ఈ అంశంపై తీవ్ర చర్చలు జరిగాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ నటి వరలక్ష్మీ శరత్ కుమార్ తాజాగా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళల వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించాల్సిందేనని ఆమె స్పష్టం చేశారు. వరలక్ష్మీ శరత్ కుమార్ దర్శకత్వం వహించిన సరస్వతి సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాలపై మాట్లాడారు. నటిగా ఉన్నప్పుడు తన పాత్రపై మాత్రమే దృష్టి పెట్టాల్సి ఉంటుందని, కానీ దర్శకురాలిగా మొత్తం సినిమాను చూసుకోవాల్సి రావడం చాలా పెద్ద బాధ్యత అని తెలిపారు. నటనతో పోలిస్తే దర్శకత్వం పూర్తిగా భిన్నమైన అనుభవమని ఆమె చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా నటీమణుల డ్రెస్సింగ్‌పై వస్తున్న విమర్శల గురించి కూడా ఆమె తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఒక వ్యక్తి ఏ దుస్తులు వేసుకోవాలనేది పూర్తిగా వారి వ్యక్తిగత నిర్ణయమని, దానిపై ఇతరులు తీర్పు ఇవ్వడం సరైంది కాదని ఆమె అన్నారు. మీకొక చెల్లి ఉంటే ఆమె షార్ట్ వేసుకుని బయటకు వెళ్తే రేప్ చేయాలని మీకు అనిపిస్తుందా? మహిళల డ్రెస్సింగ్‌ను ఎందుకు తప్పుబడతారు? ఒక అమ్మాయి బ్రా స్ట్రాప్ అనుకోకుండా బయటకు కనిపిస్తే అది పెద్ద తప్పు చేసినట్లుగా లేదా ప్రపంచమే అంతమైపోయినట్లుగా ఎందుకు చూస్తారని ఆమె ప్రశ్నించారు. బ్రా అనేది కేవలం ఒక ఇన్నర్‌వేర్ మాత్రమేనని, అది మహిళలకు సాధారణమైన మరియు అవసరమైన వస్త్రమని ఆమె స్పష్టం చేశారు వరలక్ష్మీ శరత్ కుమార్. మగవారి దుస్తులతో పోల్చుతూ కూడా వరలక్ష్మి ఒక ఉదాహరణ ఇచ్చారు. మగవారు జీన్స్ ప్యాంట్ వేసుకుని వంగినప్పుడు వారి లోదుస్తులు కనిపించడం సాధారణమేనని, కానీ దాన్ని చూసి ఎలాంటి మహిళా వారిపై అఘాయిత్యాలకు పాల్పడదు కదా అని ఆమె అన్నారు. మరి మగవారి విషయంలో అభ్యంతరం లేకపోతే, మహిళల విషయంలో మాత్రమే ఎందుకు విమర్శలు వస్తున్నాయో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. ఈ విధమైన ద్వంద్వ వైఖరి సమాజంలో మారాల్సిన అవసరం ఉందని వరలక్ష్మి స్పష్టం చేశారు.

మహిళల దుస్తులను విమర్శించడం కంటే, మనుషుల ఆలోచనలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వడం అత్యంత ముఖ్యమని, వారి వ్యక్తిగత స్వేచ్ఛను అందరూ గౌరవించాలని ఆమె అన్నారు. ప్రస్తుతం వరలక్ష్మీ శరత్ కుమార్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ విస్తృత చర్చకు దారితీస్తున్నాయి. కొందరు ఆమె అభిప్రాయాలను సమర్థిస్తుండగా, మరికొందరు భిన్నంగా స్పందిస్తున్నారు. అయితే మహిళల హక్కులు, స్వేచ్ఛలపై ఈ చర్చ మళ్లీ ప్రధాన అంశంగా మారింది.

## క్రేజీ కళ్యాణం: 'సూపర్ మ్యాన్' బాలరాజుగా తరుణ్ భాస్కర్ సందడి!




ఒకవైపు మెగాఫోన్ పట్టి సినిమాలు తెరకెక్కిస్తునే మరోవైపు వరుస సినిమాలు చేసుకుంటుపోతున్నాడు టాలీవుడ్ యువ దర్శకుడు తరుణ్ భాస్కర్. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'క్రేజీ కళ్యాణం' హోలీ పండుగను పురస్కరించుకుని ఈ చిత్రం నుంచి చిత్ర బృందం ప్రేక్షకులకు అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమా నుండి టాలెంటెడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ తరుణ్ భాస్కర్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేస్తూ, ఆయన పోషిస్తున్న 'బాలరాజు' పాత్రను పరిచయం చేశారు. ఈ పోస్టర్‌లో తరుణ్ భాస్కర్ 'సూపర్ మ్యాన్' గెటప్‌లో కనిపిస్తూ సందడి చేస్తుండగా, సినిమాలో ఆయన క్యారెక్టర్ ఎంత ఫన్నీగా మరియు ఎనర్జిటిక్‌గా ఉండబోతుందో క్లియర్ హింట్ ఇచ్చారు. తెలంగాణ రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథలో తరుణ్ భాస్కర్ మార్క్ కామెడీ మరియు డైలాగ్ డెలివరీ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. యారో సినిమాస్ పతాకంపై బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి బద్రప్ప గాజుల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ క్రేజీ ఎంటర్‌టైనర్‌లో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సీనియర్ నటుడు నరేష్ వీకే, అఖిల్ రాజ్ ఉద్దెమారి, చైతన్య రావు ఇతర ముఖ్య పాత్రల్లో మెరుస్తున్నారు. సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి శ్యామ్ దూపాటి కెమెరా బాధ్యతలు, శ్రవణ్ కటికనేని ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పెళ్లి చుట్టూ తిరిగే ఒక ఫుల్ లెంగ్త్ కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో షూటింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. తరుణ్ భాస్కర్ మేనరిజమ్స్ మరియు అనుపమ పరమేశ్వరన్ గ్లామర్ తోడవడంతో 'క్రేజీ కళ్యాణం'పై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



### మంచు మనోజ్ సినిమాలో

## మెరవనున్న రాశి ఖన్నా

టాలీవుడ్ యాక్షన్ స్టార్ మంచు మనోజ్ తన తాజా చిత్రం 'డేవిడ్ రెడ్డి'తో వెండితెరపై ఒక భారీ పీరియాడిక్ విజువల్ వండర్‌ను ఆవిష్కరించబోతున్నారు. హనుమరెడ్డి యక్కంటి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్ ఫిల్మ్ నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాలో మాస్ ఆడియన్స్‌ను ఉర్రూతలూగించే ఒక స్పెషల్ సాంగ్‌ను ప్లాన్ చేశారట. ఇందులో మనోజ్‌తో కలిసి స్టెప్పులు వేయడానికి గ్లామరస్ బ్యూటీ రాశి ఖన్నాను ఎంపిక చేసినట్లు సమాచారం. సీరియస్ కథాంశంతో సాగే ఈ సినిమాలో రాశి ఖన్నా చేసే ఈ ఐటెం సాంగ్ ఒక ఊపు ఊపుతుందని చిత్ర బృందం భావిస్తోంది. ఇక ఈ సినిమా కథా నేపథ్యం విషయానికొస్తే.. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీష్ పాలకుల గుండెల్లో నిద్రపోయిన 'డేవిడ్ రెడ్డి' అనే వీర యోధుడి పోరాట గాథ ఇది. ఆ కాలం నాటి పరిస్థితులను కళ్లకు కట్టేలా చూపిస్తూనే, మనోజ్ పాత్రను అత్యంత శక్తిమంతంగా తీర్చిదిద్దారు. ఈ సినిమాలో హీరో వాడే 700 కేజీల బరువున్న 'వార్ డాగ్' అనే స్పెషల్ బైక్ ఇప్పటికే సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో మరియా రియాబోషప్క కథానాయికగా నటిస్తుండగా, 'ఖ+ఖీ' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం ఈ భారీ చిత్రానికి ప్రధాన బలంగా నిలవనుంది.

### తన సెకండ్ ఇన్నింగ్స్‌పై

## లయ కీలక వ్యాఖ్యలు


- రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ వెండి తెరపై మెరుస్తున్న లయ
- ఈ నెల 6న విడుదలవుతున్న 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' మూవీ
- పవర్‌ఫుల్ రోల్స్ చేయాలని ఉందన్న లయ



టాలీవుడ్‌లో హోమ్లీ ఇమేజ్‌తో మెప్పించిన నటి లయ, దాదాపు రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ వెండితెరపై మెరవనున్నారు. శివాజీతో కలిసి ఆమె నటించిన డార్క్ కామెడీ క్రైమ్ థ్రిల్లర్ 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' ఈ నెల 6న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రమోషన్స్‌లో లయ తన కొత్త ఇన్నింగ్స్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ సినిమాలో తన పాత సాఫ్ట్ ఇమేజ్‌కు భిన్నంగా 'ఉత్తర' అనే స్వార్థపరురాలైన భార్య పాత్రలో కనిపిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. భర్తను (శివాజీ) ముప్పుతిప్పలు పెట్టే ఈ పాత్ర, కథలో చాలా కీలకంగా ఉంటుందని పేర్కొన్నారు. కేవలం ఏడుపుగొట్టు పాత్రలకే పరిమితం కాకుండా, సెకండ్ ఇన్నింగ్స్‌లో పవర్‌ఫుల్ రోల్స్ చేయాలని ఉందని ఆమె ఆకాంక్షించారు. ప్రస్తుతం జగపతిబాబుతో కలిసి 'వదలా' అనే సైకలాజికల్ థ్రిల్లర్‌తో పాటు, శ్రీకాంత్‌తో ఒక సోషియో ఫాంటసీ చిత్రంలో కూడా నటిస్తున్నట్లు తెలిపారు. కథలో బలం ఉంటే చిన్న పాత్రలకైనా తాను సిద్ధమని స్పష్టం చేశారు. ఈటీవీ విన్, శివాజీ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త వినోదాన్ని పంచుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## 'ఉస్తాద్' దెబ్బకు వెనక్కి తగ్గిన 'బ్యాండ్ మేళం'.. కొత్త రిలీజ్ డేట్ ఖరారు

కన్నడ స్టార్ యష్ నటిస్తున్న 'టాక్సిక్' చిత్రం వాయిదా పడటంతో భారతీయ సినీ రంగంలో విడుదల తేదీల మార్పులు మొదలయ్యాయి. ముఖ్యంగా టాలీవుడ్‌లో పవన్ కళ్యాణ్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్' ఆ ఖాళీ అయిన స్లాట్‌ను దక్కించుకోవడంతో ఇతర సినిమాలపై దాని ప్రభావం పడింది. దీంతో హర్ష్ రోషన్, శ్రీదేవి అపల్లా జంటగా నటిస్తున్న 'బ్యాండ్ మేళం' చిత్రం ముందుగా ప్రకటించిన దానికంటే వెనక్కి వెళ్లాల్సి వచ్చింది. వాస్తవానికి ఈ సినిమా మార్చి 13, 2026న విడుదలవుతుందని మేకర్స్ స్పష్టం చేసినప్పటికీ, పవన్ కళ్యాణ్ సినిమాతో పోటీని తప్పించుకునేందుకు విడుదల తేదీని మార్చి 26కు మార్చారు. సతీష్ జవ్వాజి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో సీనియర్ నటుడు సాయి కుమార్ కీలక పాత్రలో కనిపిస్తున్నారు. కోన ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. అయితే 'ఉస్తాద్ భగత్ సింగ్' రాకతో మరిన్ని చిన్న చిత్రాలు కూడా తమ రిలీజ్ ప్లాన్స్‌ను పునరాలోచించుకుంటున్నట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం.



### పశువుల నీటి కొట్టాల మరమ్మతులకు

# సిపిఎం డిమాండ్



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంతో పాటుగా పరిసర గ్రామాల్లో పశువుల దాహాన్ని తీర్చే నీటి కొట్టాలు దెబ్బతిన్న పరిస్థితిలో ఉన్నాయని సిపిఎం నాయకులు గురిజాల శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ప్రారంభమవుతున్న నేపథ్యంలో పశువులకు తాగునీరు అందేలా వాటిని యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయాలని మండల సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.వివిధ గ్రామాల సర్పంచులు, మండల అధికార యంత్రాంగం వెంటనే స్పందించి నీటి కొట్టాలను మరమ్మతులు చేసి రైతులకు, పశువులకు అందుబాటులో ఉంచాలని కోరారు. అదేవిధంగా మండల కేంద్రంతో పాటు మేజర్ గ్రామపంచాయతీలను గుర్తించి, ఊరికి అన్ని వైపులా నీటి కొట్టాలు లేని గ్రామాల్లో కొత్తగా నిర్మించాలని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గురిజాల శ్రీధర్ డిమాండ్ చేశారు.

## నేల ఆరోగ్యానికి జిప్సం - రైతులకు భారీ రాయితీ

**- 90 శాతం రాయితీపై రైతులకు జిప్సం ఎరువు**

**- మండల వ్యవసాయ అధికారి : కె. ప్రణీత**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు 90 శాతం రాయితీపై జిప్సం ఎరువును అందించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి కె.ప్రణీత తెలిపారు. మెట్రిక్ టన్ జిప్సం పూర్తి ధర రూ.5660 కాగా, రాయితీ తర్వాత రైతులు రూ.566 మాత్రమే చెల్లించాలని తెలిపారు.ఒక ఎకరానికి 500 కేజీలు అవసరం కాగా, 50 కేజీల బస్తా ధర రాయితీ తర్వాత రూ.28.3గా ఉంటుంది. సన్న, చిన్న,మహిళా రైతులకు ప్రాధాన్యం ఇస్తారు. ఆసక్తి ఉన్న రైతులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని సూచించారు.జిప్సం నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు చౌడు నేలలను సాగుకు అనువుగా మార్చడంలో, వేరుశనగ వంటి నూనె పంటల నాణ్యత పెంచడంలో ఉపయోగపడుతుందన్నారు.

## వేములవాడలో లాడ్జీల నిర్వహకులతో పోలీసుల సమావేశం - హెచ్చరికలు

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్నా8 సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణ పరిధిలోని లాడ్జీలు, వసతి గృహాల నిర్వహకులతో వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. భద్రతా పరమైన అంశాలు, చట్టపరమైన బాధ్యతలపై వారికి అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు.లాడ్జ్‌లలో బస చేసే అతిథుల పూర్తి వివరాలు రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, వారి ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రాలు పరిశీలించి ప్రతులను భద్రపరచాలని సూచించారు. 18 సంవత్సరాల లోపు మైనర్లకు తల్లిదండ్రులు లేదా చట్టబద్ధ సంరక్షకులు లేకుండా గదులు ఇవ్వకూడదని తెలిపారు.లాడ్జీ ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి రికార్డింగ్స్‌ను నిర్దిష్ట కాలం వరకు భద్రపరచాలని, గదుల్లో, ప్రాంగణంలో మద్యపానం పూర్తిగా నిషేధించాలని సూచించారు. అలాగే పోలీసు సూచనలు, నిబంధనలకు సంబంధించిన బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని చెప్పారు.నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వీరప్రసాద్ హెచ్చరించారు.

## ధర్పల్లి మండల పోలీస్ స్టేషన్ లో పిటీషన్

**- చర్యలు తీసుకోవాలి విన్నపం**




**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** బి సి,ఎస్ సి, ఎస్ టి, జె ఏ సి ఆధ్వర్యంలో ఈనెల రెండున జరిగిన ప్రభుత్వ స్కూల్ టీచర్ గద్దల నరేందర్ పై చిన్నపాటి కారు ప్రమాదం తో ఆ గ్రామానికి చెందిన జీవన్ రెడ్డి వారి కుటుంబం నరేందర్ పై దాడి చేయడం జరిగింది.ఇట్టి సమాచారాన్ని బి సి ఎస్ సి,ఎస్ టి,జె ఏ సి జిల్లా నాయకులు తెలుసుకొని స్థానిక ధర్పల్లి మండల పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ, సి ఐ ల కలిసి పిటీషన్ ఇచ్చి హత్యాయత్నం ఎ సి ఎస్ టి అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని ధర్పల్లి ఎస్ఐ కి పిటీషన్ ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయంలో చట్టపరంగా చర్యలు తీసుకోని యెడల జిల్లా వ్యాప్తంగా తీవ్ర ఆందోళనలను చేపడతామని తెలియజేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో బి సి, ఎస్ సి, ఎస్ టి, రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్,జిల్లా జె ఎ సి ఇంచార్జ్ మహిపాల్,జిల్లా జె ఏ సి నాయకులు బాలయ్య ముదిరాజ్,సుభాష్,మురళి, ఉమేష్, ధర్పల్లి మండల అధ్యక్షులు మహిపాల్ ,ముఖ్య నాయకులు,ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నారు.

# పలాసలో భారీ భూ కుంభకోణం

## - సుమారు రూ. 5 కోట్ల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతంపై విచారణకు డిమాండ్

**పలాస(ప్రశ్న న్యూస్)** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో అత్యంత విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురైన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. పట్టణంలోని 2వ వార్డు పరిధిలో, సర్వే నెంబర్ 28లో ఉన్న సుమారు రూ. 5 కోట్ల మార్కెట్ విలువైన 1.84 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు ప్రైవేటు వ్యక్తులు నకిలీ పత్రాలు సృష్టించి ఆక్రమించుకున్నారని 29వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి జోగ మల్లేశ్వరరావు ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ, ఆయన పట్టణ ముఖ్య నాయకులతో కలిసి స్థానిక డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

### ఫిర్యాదులోని ముఖ్యాంశాలు

ఫిర్యాదు ప్రకారం, "మదర్ థెరీసా స్కూల్" వెనుక ఉన్న కొండ వాగుకు చెందిన ఈ భూమిని 2019-2024 మధ్యకాలంలో అక్రమంగా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జోగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ, "ప్రజాధనమైన ఈ విలువైన భూమిని కొందరు స్వార్థపరులు దోచుకోవడం అత్యంత దారుణం. దీని వెనుక ఎంతటి పలుకుబడి ఉన్న వ్యక్తులు ఉన్నప్పటికీ, వారిని వదిలిపెట్టకూడదు. అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ ఆస్తిని కాపాడాలి" అని అన్నారు. స్థానిక తహశీల్దార్ విధుల్లో భాగంగా అందుబాటులో లేకపోవడంతో, డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు.

### కబ్జాదారులను వదిలిపెట్టం: బడ్డ నాగరాజు

వినతిపత్రం సమర్పించిన అనంతరం పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు మాట్లాడుతూ, "ఇది కేవలం ఆక్రమణ కాదు, ప్రజల ఆస్తిపై జరిగిన ఒక వ్యవస్థీకృత దాడి. ప్రజాధనాన్ని కొందరు స్వార్థపరులు దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోబోము. రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు



తీసుకోవడం ద్వారా తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి," అని కోరారు.

ఈ భూ కబ్జాపై నాయకులు ప్రభుత్వానికి స్పష్టమైన డిమాండ్లు వివరించారు:

1. సమగ్ర విచారణ: ఈ భూ కబ్జాపై తక్షణమే లోతైన, సమగ్ర విచారణకు ఆదేశించాలి.
2. నకిలీ పత్రాలపై చర్య: కబ్జా కోసం సృష్టించిన నకిలీ పత్రాల మూలాలను గుర్తించి, వాటి తయారీ వెనుక ఉన్న సూత్రధారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
3. ప్రభుత్వ స్వాధీనం: విచారణ పూర్తయ్యేంత వరకు, వివాదాస్పద భూమిలోకి ఎవరూ ప్రవేశించకుండా దాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి. 4. క్రిమినల్ చర్యలు: ఈ వ్యవస్థీకృత నేరానికి పాల్పడిన ప్రతి ఒక్కరిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి శిక్షించాలి.ఈ కార్యక్రమంలో జోగ మల్లేశ్వరరావుతో పాటు పలువురు పట్టణ ముఖ్య నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. తక్షణమే స్పందించి భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని వారు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

### ఎంహెచ్ డబ్ల్యూ ట్రైనింగ్ సెంటర్ల

## నిర్వహణపై పునఃసమీక్ష చేస్తాం

**- అవసరాలకు అనుగుణంగా సిబ్బంది సేవల హేతుబద్ధీకరణకు చర్యలు తీసుకుంటాశీ**

**- శాసనమండలిలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**




**అమరావతి(ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలోని కడప, శ్రీకాకుళం, ఏలూరులో ఉన్న బహుళ ప్రయోజన ఆరోగ్య కార్యకర్తల (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్-మేల్) శిక్షణ కేంద్రాల పనితీరును పునః సమీక్షిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్ర శాసనమండలిలో గురువారం సభ్యులు భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ హెల్త్ వర్కర్స్ నియామకాలు 2002 నుంచి జరగడంలేదని తెలిపారు. అద్దె భవనాల్లో నడిచే ఈ శిక్షణ కేంద్రాల్లోని సిబ్బందిని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల కార్యాలయాలకు తరలించారని తెలిపారు. వీరి ద్వారా 2016 వరకు 'ఇండక్షన్ ట్రైనింగ్ కార్యక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. శిక్షణ కేంద్రాల నిర్వహణపై పునరాలోచన చేసి, సిబ్బందిని అవసరాలకు తగ్గట్లు రేషనలైజేషన్ విధానంలో సదరు జిల్లాల్లోని పీహెచ్సీలకు పంపేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

### బాణసంచా పేలుళ్ల ఘటనల్లో

## నిర్వాహకుల ఆస్తులు జప్తు చేస్తాం

**- శాసనసభలో హోంమంత్రి వంగలపూడి అనిత**



**అమరావతి(ప్రశ్న న్యూస్)** బాణసంచా పేలుళ్ల ప్రమాదంలో నిర్వాహకుల ఆస్తులు జప్తు చేసి వాటిని బాధితులకు అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టంచేశారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన బాణసంచా పేలుళ్ల ప్రమాదాల నేపథ్యంలో ప్రభుత్వం ఈ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని ఆమె పేర్కొన్నారు. శాసనసభలో ఏపీ అగ్నిమాపక సేవల చట్టం సవరణ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు, సభ ఆమోదించాక ఆమె మాట్లాడారు. అగ్ని ప్రమాద నివారణ చర్యలకు సంబంధించి చట్టంలో మార్పులు చేస్తున్నాం. ఆధునిక భవన నిర్మాణాలు, బహుళ అంతస్తులు పెరగడంతో చట్టంలో మార్పులు అనివార్యమయ్యాయి.నిబంధనలు అతిక్రమిస్తే భవన ప్రాంగణాన్ని సీజ్ చేసి చర్యలు తీసుకుంటాం అని హోంమంత్రి హెచ్చరించారు.

### విశాఖ లో 'హియ్యా జైల్ మండి రెస్టారెంట్' ఘన ప్రారంభం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న కాజల్ అగర్వాల్.**




విశాఖ (ప్రశ్న న్యూస్) ద్వారకానగర్‌లోని స్టార్‌బక్స్ బిల్డింగ్ (5వ లేన్) 4వ అంతస్తులో గురువారం కొత్తగా ప్రారంభమైన "హియ్యా జైల్ మండి రెస్టారెంట్" ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి కాజల్ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరై రెస్టారెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు గౌతమ్, గౌతమి, విక్కీ,మనీ, వినోద్,మాట్లాడుతూ విశాఖ నగర ప్రజలకు ప్రత్యేక రుచులతో కూడిన మండి వంటకాలను అందించడమే లక్ష్యమని తెలిపారు. కుటుంబ సమేతంగా వచ్చి ఆస్వాదించేందుకు అనువైన వాతావరణం, విశాలమైన సీటింగ్ ఏర్పాట్లు, నాణ్యమైన పదార్థాలతో తయారుచేసే వంటకాలు ఈ రెస్టారెంట్ ప్రత్యేకతలని పేర్కొన్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి నగరానికి చెందిన పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ఆహార ప్రియులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. మొదటి రోజు సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు కూడా ప్రకటించారు.విశాఖ నగరంలో మరో రుచికరమైన ఫుడ్ డెస్టినేషన్‌గా 'హియ్యా జైల్ మండి రెస్టారెంట్' నిలవనుందని వి ఆర్ ఎస్ ఫ్రెండ్స్ నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పాపులేషన్ మేనేజ్‌మెంట్ పై సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి అభినందనీయం

**- ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**- పాపులేషన్ మేనేజ్‌మెంట్ పై ప్రసంగించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు(ప్రశ్న న్యూస్పా) పాపులేషన్ను మేనేజ్‌మెంట్ పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగం అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అసెంబ్లీలో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించిన అంశాలు సమాజానికి ఎంతో అవసరమని, జనాభా నిర్వహణ ఎంత ముఖ్యమో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సవివరంగా వివరించారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఒక మహిళగా ఒకటి కంటే ఎక్కువ పిల్లలను కనడం అనేది అనేక సామాజిక, ఆర్థిక సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితిని తీసుకువస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.ఆర్థిక సమస్యలతో పాటు సమాజంలో ఉన్న అసమానతలు కూడా కుటుంబాలు ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉండటానికి అడ్డంకిగా మారుతున్నాయని, ముఖ్యంగా ఇంటి బాధ్యతలు ఎక్కువగా మహిళల పైనే పడటం, పిల్లలను చూసుకోవడం, అదే సమయంలో ఉద్యోగ బాధ్యతలను నిర్వహించాల్సిన పరిస్థితులు మహిళలకు కష్టంగా మారుతున్నాయని గళ్ళా మాధవి వివరించారు.అలాగే కుటుంబ సభ్యుల నుంచి సరైన సహకారం లేకపోవడం వల్ల చాలా మంది దంపతులు ఒక పిల్లవాడే సరిపోతుందనే ఆలోచన వైపు వెళ్తున్నారని, ఆధునిక జీవన విధానంలో ఉన్న ఒత్తిడులు కూడా దంపతులు పిల్లలను కనడంలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితిని తీసుకువస్తున్నాయని, అందువల్ల చాలామంది ఐ.వి.ఎఫ్ కేంద్రాలను ఆశ్రయించాల్సి వస్తోందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో సామాజిక ఆలోచన ధోరణికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మహిళలను జనాభా పెంపు దిశగా ప్రోత్సహించే అవకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభిప్రాయపడ్డారు. సమాజంలో సామాజిక సమానత్వం, మహిళలకు సహకారం పెరిగితే కుటుంబాలు ధైర్యంగా ముందుకు వెళ్లి పిల్లలను కనడానికి సిద్ధపడతాయని, అప్పుడు జనాభా నిర్వహణ కూడా సమతుల్యంగా కొనసాగుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## రాయచోటి పట్టణంలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

- ఆకలి విలువ తెలుసుకోవడమే రోజా ముఖ్య ఉద్దేశ్యం.
- ఇఫ్తార్ విందుల్లో ఆత్మీయత సహృద్భావాలు ప్రస్ఫూటమవుతాయి.
- రాయచోటి పట్టణం లో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి (ప్రశ్న న్యూస్)** ఆకలి విలువ తెలుసు కోవడమే రోజా ముఖ్య ఉద్దేశ్యమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని రింగ్ రోడ్ నూర్ మసీదు వద్ద వైఎస్ఆర్ సిపి నాయకుడు యూసుఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ నెలలో జరిగే ఇఫ్తార్ విందుల్లో ఆత్మీయత సహృద్భావాలు ప్రస్ఫుటమవుతాయన్నారు. పరస్పర ధోరణికి, విశాల ఆలోచనా దృక్పథానికి ఇఫ్తార్ విందులు నిదర్శనమన్నారు. పవిత్ర ఆరాధనలకు ధార్మిక చింతనకూ, దైవభక్తికీ, క్రమశిక్షణకూ, దాతృత్వానికి రంజాన్ నెల ఆలవాలం అవుతుందన్నారు. ముస్లిం సోదరులుతో కలసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులుకు శ్రీకాంత్ రెడ్డి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మైనారిటీ రాష్ట కార్యదర్శి షబ్బీర్, జాయింట్ సెక్రటరీ నవాజ్ క్రిష్, కౌన్సిలర్లు కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, సుగవాసి శ్యామ్, టెలికాం సభ్యుడు అబుజర్, ఖలీళ్, యూత్ అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్, సాలివాహన సంఘ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# డంపింగ్ భూతాన్ని ఎత్తివేయాలి

## విష వాయువులను విరజిమ్ముతున్న డంపింగ్ భూతం

- వ్యాధుల బారిన పడుతున్న పరిసర ప్రాంత ప్రజలు
- దుర్గంధపు నీటితో చెరువులు బోర్లు కలుషితం
- చెత్త తరలింపు సరిగ్గా లేనందున పలుమార్లు జిహెచ్ఎంసి రాంకీలకు జరిమానాలు
- ప్రభుత్వాలు మారినా పరిష్కారం జరగడం లేదంటూ బాధితుల మండిపాటు
- డంపింగ్ యార్డ్ తొలగింపు కోసం లక్షలాదిగా ఉద్యమించేందుకు రూపకల్పనలు







**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజల ప్రాణాలను హరించే పెనుభూతంగా మారిన డంపింగ్ యార్డ్ ను జనవాసాలకు దూరంగా తరలించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు చెత్తను తగ్గించడానికి చెత్త నుండి విద్యుత్తు తయారయ్యే ప్లాంట్లను ఏర్పాటు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో కాలుష్యాన్ని తగ్గించలేకపోవడంతో గత 30 సంవత్సరాలుగా నరకయాతన అనుభవిస్తున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రతిరోజు సుమారు 8500 టన్నుల నుండి 12,500 టన్నుల చెత్తను జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు తరలించడంతో 339 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ డంపింగ్ యార్డ్ లో కుళ్ళిపోతున్న చెత్త నుండి వెలువడే దుర్గంధపు నీరు సమీపంలో ఉన్న చెరువులు బోర్ల నీరు కలుషితం కావడంతో భూగర్భ జలాలు దుర్వాసనతో కూడిన విపరీత విష వాయువుల కాలుష్యంతో చర్మ వ్యాధులు శ్వాసకోశ ఇబ్బందులు క్యాన్సర్ మరియు డెంగ్యూ మలేరియా వంటి రోగాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రజల ప్రాణాలను హరించే ఈ డంపింగ్ యార్డ్ ను తక్షణమే జనవాసాల నుండి తరలించాలని లేనియెడల డంపింగ్ యార్డ్ విముక్తి కోసం ఉద్యమ స్ఫూర్తితో లక్షలాదిగా తరలివచ్చి తగిన శాస్తి చేస్తామని పార్టీలకతీతంగా నాయకులు ఉద్యమకారులు విద్యావేత్తలు ప్రజా సంఘాల నాయకులు బాధిత ప్రజలు హెచ్చరిస్తున్నారు

### చెత్త తరలింపుకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆంక్షలు..

ఘన వ్యర్థాల నిర్వహణ సరిగ్గా లేనందున నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పదేపదే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు రాంకి సంస్థలకు జరిమానాలు విధిస్తూ చెత్త తరలింపు పై ఆంక్షలు విధిస్తోంది జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు సంబంధించి గతంలో జారీ చేసిన ఆదేశాలను పూర్తిగా పాటించకపోవడం కారణంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు దాని వ్యర్థాల నిర్వహణ కాంట్రాక్టర్ 2009లో స్థాపించబడిన ప్రభుత్వ సంస్థల కోసం నీరు మరియు మురుగునీటి శుద్ధి ప్లాంట్లు వాటర్ సప్లై ప్రాజెక్టులను డిజైన్ నిర్మాణం మరియు నిర్వహణలో నిమగ్నమై ఉన్న రాంకి ఎన్విరో ఇంజనీర్స్ లిమిటెడ్ కు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లక్ష రూపాయల జరిమానా విధించిందని బాధితులు వివరిస్తున్నారు

నేడు ట్రిబ్యునల్ తన మునుపటి నిషేధాన్ని ఎత్తివేసి ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తాజా వ్యర్థాలను ఆ ప్రదేశానికి తీసుకురావడానికి అనుమతిస్తుంది అయితే వాటిని తిరిగి పొందిన ప్రాంతంలో పని జరిగే వరుస క్రమంలో డంపు చేయబడదని ఈ మార్పు ఆ ప్రదేశాన్ని ఎలా నిర్వహిస్తారనే దానిలో ఒక ప్రధాన మార్పు

### పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..

339 ఎకరాల జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వద్ద పర్యావరణాన్ని ఎలా నిర్వహించాలనే దానిపై వివాదం కేంద్రీకృతమై ఉందని ఇది సంవత్సరాలుగా కాలుష్య కేంద్రంగా ఉందని ఒక ముఖ్యమైన నివేదికను అందించడంలో విఫలమైన తర్వాత నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చెత్త ఉత్పన్న ఇంధనంతో సహా కొత్త వ్యర్థాలను ఆ ప్రదేశానికి తీసుకురావడాన్ని నిషేధించడం జరిగిందని స్థానికులు వివరిస్తున్నారు

### ఆదేశాలను పాటించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన కమిషన్..

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ లో పర్యావరణ మరియు ఆరోగ్య సంక్షోభానికి సంబంధించిన విషయంలో మునుపటి ఆదేశాలను పాటించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు తో పాటు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లకు అధికారికంగా జ్ఞాపకం చేయడం జరిగిందని జారీ చేసిన ఆదేశాలను పాటించని యెడల తదుపరి చర్యలు తీసుకుంటామని జాతీయ మానవ హక్కుల కమిషన్ హెచ్చరించిందని పలువురు విన్నవిస్తున్నారు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన పర్యావరణానికి సంబంధించిన ప్రాథమిక హక్కును తీవ్రంగా ఉల్లంఘిస్తున్నారని ఆరోపిస్తూ నో యువర్ రైట్స్ సొసైటీ అధ్యక్షుడు శ్రీఖండే ఉమేష్ కుమార్ చేసిన వివరణాత్మక ఫిర్యాదు మేరకు ఈ జోక్యం జరిగిందని పలువురు పెద్దలు మేధావులు చెప్పడం జరుగుతుంది

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే డంపింగ్ యార్డును తక్షణమే తరలించాలి..

గతంలో కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతగా పలుమార్లు డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు డంపింగ్ యార్డ్ సమస్య ప్రాణ సంకటంగా మారిందని ఈ డంపింగ్ యార్డ్ ను తక్షణమే తొలగించాలని గుంతెత్తి గర్జించి చాటిన మాటలు నేడు నీటి మూటలు అయ్యాయా.? అని డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతంలో ఉన్న బాధిత ప్రజలు నిలదీస్తున్నారు గతంలో కొడంగల్ శాసనసభ ఎన్నికల్లో ఓటమిపాలై మల్కాజ్గిరి మెంబర్ అఫ్ పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికల బరిలో నిలిచిన రేవంత్ రెడ్డి మాటలు నమ్మి ఆదరించి హక్కున చేర్చుకొని విజయాన్ని కట్టబెట్టి ఎంపీ ని చేసిన మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం లో ఉన్న ప్రజల మేలును మరువకుండా కృతజ్ఞత భావంతో నేడు రాష్ట్రా ముఖ్యమంత్రిగా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యతో సతమతమవుతూ అనారోగ్యాల బారిన పడుతూ నరకయాతన అనుభవిస్తున్న బాధిత ప్రజల సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేసి డంపింగ్ యార్డ్ ను జనవాసాల నుండి తరలించి డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతంలో నివాసితులై ఉన్న బాధిత ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు మూసీ నది ప్రక్షాళనే ధ్యేయంగా చెరువులు కుంటల సంరక్షనే లక్ష్యంగా భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దీక్ష భూని ముందుకు సాగుతున్న తరహాలో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ప్రజల ప్రాణాలను హరిస్తు ప్రాణ సంకటంగా మారిన డంపింగ్ పెనుభూతాన్ని జనవాసాల నుండి తరలించే విషయంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి డంపింగ్ యార్డ్ ను తరలించి లక్షలాది బాధిత ప్రజలకు అనారోగ్య సమస్యల నుండి విముక్తి కలిగించాలని బాధిత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి

- చట్టానికి సవాల్ విసురుతు పెట్రేగిపోతున్న అక్రమార్కులు
- కంచెను ధ్వంసం చేసిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి



**జవహర్ నగర్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా రెవెన్యూ అధికారులు ఏర్పాటుచేసిన కంచెను ధ్వంసం చేసి దౌర్జన్యానికి పాల్పడుతున్న అక్రమార్కులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు జిహెచ్ఎంసి కీసర సర్కిల్ పరిధిలోని జవహర్ నగర్ ప్రాంతంలో గల 695, 696 సర్వే నెంబర్లకు చెందిన 29 గుంటల ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా గుర్తించి ఫిబ్రవరి 5 వ తారీకు గురువారం రోజు కాప్రా మండల తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ కంచ ఏర్పాటు చేసి ఈ స్థలం ప్రభుత్వ స్థలం అని ఈ ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు ఎవరు యత్నించిన కఠిన చర్యలతో పాటు కటకటాల పాలవుతారని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ అధికారుల ఆంక్షలు శర మామూలే అన్నట్లు చట్టానికి సవాల్ విసురుతూ దుస్సాహసానికి ఒడిగట్టి రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన కంచెను ధ్వంసం చేసి దౌర్జన్యానికి పాల్పడుతున్న అక్రమార్కుల దుశ్చర్య నేడు అధికారులకు సవాల్ గా మారింది

### రూ.35 వేలు లంచం తీసుకుంటూ

# పట్టుబడ్డ అకౌంట్స్ ఎగ్జామినర్

- పెన్షన్ ప్రాసెస్ చేయడానికి రూ.40 వేలు లంచం డిమాండ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జీహెచ్ఎంసీ అధికారి ఒకరు ఏసీబీకి చిక్కారు. సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలోని అకౌంట్స్ విభాగంలో ఎగ్జామినర్గా పనిచేస్తున్న సూర్యవంశీ సంతోష్ రూ.35 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగి పెన్షన్ ప్రాసెస్ చేయడానికి గాను సంతోష్ రూ.40 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ క్రమంలో కార్యాలయంలో రూ.35,000 తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ ప్రజలకు సూచన జారీ చేసింది. ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడైనా లంచం అడిగినట్లయితే అవినీతి నిరోధక శాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని తెలిపింది. అంతేకాకుండా వివిధ సామాజిక మాధ్యమాలు వాట్సాప్ (9440446106), ఫేస్ బుక్, ఎక్స్, వెబ్ సైట్ ద్వారా కూడా అవినీతి నిరోధక శాఖ అధికారులకు సమాచారం అందించవచ్చని సూచించింది. ఫిర్యాదుధారుల లేదా బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొంది.

# అట్టుడుకుతున్న పశ్చిమాసియా

- భారత్-అమెరికా విమాన టికెట్ ధరలకు రెక్కలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు అంతర్జాతీయ విమానయాన రంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా ఉత్తర అమెరికా, భారత్ మధ్య నడిచే ప్రధాన రూట్లలో విమాన టికెట్ ధరలు భారీగా పెరిగాయి. యుద్ధ మేఘాల కారణంగా కీలకమైన గగనతల మార్గాలను మూసివేయడంతో, విమానయాన సంస్థలు తమ సర్వీసులను వేరే రూట్ల ద్వారా మళ్లిస్తుండటం, మరికొన్ని సర్వీసులను రద్దు చేయడమే ఇందుకు ప్రధాన కారణం. సాధారణంగా అమెరికా, యూరప్, ఆసియా ఖండాలను అనుసంధానించే ప్రధాన కేంద్రంగా మధ్యప్రాచ్యం ఉంటుంది. అయితే తాజా సంఘర్షణల నేపథ్యంలో ఈ ప్రాంతం మీదుగా వెళ్లేందుకు విమానయాన సంస్థలు వెనకాడుతున్నాయి. ఫ్లైట్ రాడార్ 24 డేటా ప్రకారం, ఒకప్పుడు విమానాలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతం ఇప్పుడు చాలా వరకు ఖాళీగా కనిపిస్తోంది. సురక్షితమైన ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళుతుండటంతో ప్రయాణ సమయం, ఖర్చు పెరిగి ఆ భారం ప్రయాణికులపై పడుతోంది. గూగుల్ ఫ్లైట్స్ తాజా గణాంకాల ప్రకారం న్యూయార్క్, షికాగో, నెవార్క్ వంటి నగరాల నుంచి ముంబై, న్యూఢిల్లీలకు వచ్చే విమాన టికెట్ల రేట్లు అమాంతం పెరిగాయి. ముఖ్యంగా న్యూయార్క్ (జేఎఫ్ కే విమానాశ్రయం) నుంచి న్యూఢిల్లీకి వచ్చే విమానాల్లో టికెట్ ధరలు ప్రస్తుతం రూ. 1.34 లక్షల నుంచి రూ. 2.25 లక్షల వరకు పలుకుతున్నాయి. సాధారణ రోజుల్లో ఇవి రూ. 45 వేల నుంచి రూ. 1 లక్ష మధ్య ఉంటాయి. అంటే 100 శాతానికి పైగా ధరలు పెరిగాయి. షికాగో నుంచి వచ్చే విమానాల్లో ఈ పెరుగుదల మరింత ఎక్కువగా ఉంది. షికాగో – ముంబై రూట్లో టికెట్ ధరలు ఏకంగా 150 శాతం పెరిగి, రూ. 1.9 లక్షల నుంచి రూ. 2.8 లక్షల వరకు చేరాయి. సాధారణంగా ఈ రూట్లో రూ. 45 వేల నుంచి రూ. 75 వేలకే టికెట్లు లభిస్తాయి. అలాగే నెవార్క్ – ముంబై, షికాగో – ఢిల్లీ రూట్లలో కూడా టికెట్ ధరలు రెట్టింపు అవ్వడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## సికింద్రాబాద్‌లో ఫుట్‌పాత్‌లపై

# ఆక్రమణల తొలగింపు

- ఆక్రమణలు తొలగించండి మహాప్రభో అని ఆరు నెలలుగా ట్రాఫిక్ పోలీసుల విన్నపాలు
- చివరకు కదిలిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు - ప్రభుత్వ శాఖల సమన్వయ లోపంతో రోడ్లు ఫుట్ పాత్ లు కబ్జా






**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ ప్రాంతంలో నెలల తరబడి కొనసాగుతున్న ఫుట్‌పాత్ ఆక్రమణలపై ఎట్టకేలకు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కదిలారు. రేతిఫైల్ ప్రాంతం నుంచి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వరకు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి దుకాణాలు, తాత్కాలిక షెడ్లు, వ్యాపారాలు ఏర్పాటు చేసిన వారిపై మెట్టుగూడ టౌన్ ప్లానింగ్ సిబ్బంది, అధికారులు చర్యలు చేపట్టారు. భారీ ఎత్తున ఆక్రమణలను తొలగిస్తూ ఫుట్‌పాత్‌లను స్వేచ్ఛగా ప్రజలు నడిచేలా చేయడానికి చర్యలు ప్రారంభించారు. గత ఆరు నెలలుగా ఈ ప్రాంతంలో ఫుట్‌పాత్‌లు పూర్తిగా ఆక్రమణలతో నిండిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నడిచే స్థలం లేక రోడ్డు మీదకే దిగాల్సి రావడంతో ప్రమాదాల భయం పెరిగింది. ఈ పరిస్థితిపై పలుమార్లు ట్రాఫిక్ పోలీసులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో సమస్య మరింత తీవ్రమైంది. ట్రాఫిక్ పోలీసులు మాత్రం తమ వంతు బాధ్యతను గుర్తుచేస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులు కలసి సమన్వయం చేస్తే ఫుట్‌పాత్ ఆక్రమణలు జరగకుండా కట్టడి చేయగలం అని పేర్కొన్నారు. ఆక్రమణలు తొలగించిన తర్వాత మళ్లీ అదే పరిస్థితి ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షణ అవసరమని ట్రాఫిక్ ఏసిపి చంద్రశేఖర్ రెడ్డి, సిఐ రవికుమార్ స్పష్టం చేశారు. ప్రస్తుతం చేపట్టిన చర్యలతో కొంత మేర ఫుట్‌పాత్‌లు ఖాళీ అయినప్పటికీ, ప్రజలు మాత్రం ఈ చర్యలు తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా ఉండాలని కోరుతున్నారు. తరచూ ఆక్రమణలు తొలగించకపోతే కొద్ది రోజుల్లోనే మళ్లీ పాత పరిస్థితి వస్తుందని పాదాచారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు, ట్రాఫిక్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిత్యం ఫుట్‌పాత్ ఆక్రమణలపై కఠిన నిఘా పెట్టాలని విన్నవిస్తున్నారు. నగరంలో ఫుట్ పాత్ లపై నడిచే హక్కు ప్రజలది, ఆ హక్కును కాపాడటం ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారుల బాధ్యత అని వారు గుర్తుచేస్తున్నారు. అధికారులు తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగిస్తేనే సికింద్రాబాద్‌లో ఫుట్‌పాత్‌లు నిజంగా ప్రజలకే దక్కుతాయని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. అలాగే ఆక్రమణలకు సహకరించే అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఫుడ్ పాత్ ఆక్రమణలపైఅధికారులు నిత్యం కఠిన చర్యలు కొనసాగించాలని నగరవాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య, న్యాక్ ఇంజనీర్ ప్రకాష్, చైన్ మెన్ రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588